ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HV3 37

ఆంధ్రజ్యోతి
పచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం!
వారం వారం తప్పక చదవండి.
వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones: 74212, 74343

సంపుటి 15
సంచిక 139

విజయవాడ, నవంబరు 21, 1974 గురువారం

6 పేజీలు
25 పైసలు

123046

ప్రపంచంలో సమృద్ధిగా యురేనియం

మెయింజ్, నవంబరు 20 - ఈ భూమండలంలో నాచురల్ యురేనియం కోకొల్లలుగా వుంది అది మరొక రెండువేల సంవత్సరాలవరకు ప్రపంచానికి కావలసిన ఇంధనాన్ని సమకూరుస్తుంది. ఈ విషయాన్ని ఇక్కడొక జర్మనీకంపెనీ వెల్లడించింది. ప్రపంచంలోని 18 దేశాల నుంచి నాచురల్ యురేనియంలో నిష్ణాతులైన 251 మంది హాజరైన మహాసభలో ఈ అంచనా వేశారు. గిరాకీ చాలహెచ్చుగావున్నందున యురేనియం రేటుకూడా ఐదు రెట్లుపెరిగే అవకాశంవున్నట్టు జర్మనీసంస్థ సూచించింది.

"వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యం"

గోదావరిపై రైలు-రోడ్డు వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి శ్రీ అహ్మద్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) రాజమండ్రి, నవంబర్ 20—

గోదావరి నదిపై 12.22 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఆసియాలో పెద్దదైన రైలు-రోడ్డు వంతెనకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వేలాది ప్రజల హర్షధ్వానాల మధ్య నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయోత్పత్తికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలని, ప్రజలకు అపారంగా ఉపాధి అవకాశాలు కల్పించగల గ్రామీణ, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

భారీ పరిశ్రమలను మాత్రమే అభివృద్ధి చేసినంత మాత్రాన సమస్యలన్నీ పరిష్కారం కాబోవని ఆయన అన్నారు.

దేశం ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సమసమంతా గర్వించదగ్గవని, అయితే, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే వరకు మన లక్ష్యాన్ని చేరుకున్నట్టు కాజాలదని, ఇందుకు మనము ఇంకా ఎంతో కృషిచేయ వలసివున్నదని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

రైలు వంతెన నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలు ఖర్చు అయింది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం భరించడం మాత్రమేగాక రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్రం కోటి రూపాయలు గ్రాంటుగా ఇచ్చింది.

ఈ వంతెన నిర్మాణంలో విద్యా, సాంస్కృతిక, వాణిజ్య కేంద్రమైన రాజమండ్రికి, గోదావరి కెట్టా ఏజెన్సీ ప్రాంతానికి మధ్య సరాసరి సంబంధాలు ఏర్పడ్డాయి.

ఈ వంతెన నిర్మాణంతో విశాఖపట్నం, విజయవాడల మధ్య జాతీయ రహదారిలో దాదాపు 80 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది దీని ఫలితంగా రవాణా వ్యయం ఏడాదికి 50 లక్షం రూపాయలు పొదుపు కావచ్చునని అంచనా.

హౌరా-న్యూఢిల్లీ మండ రైలుమార్గం నిర్మాణంలో భాగంగా ముందుగా ఇక్కడ రైలు వంతెనను మాత్రమే నిర్మించాలని సంకల్పించారు. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తిని పురస్కరించుకొని దీనిని రైలు-రోడ్డు వంతెనగా మార్చారు. ఈ వంతెనను రైల్వేలు-రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ప్రాతిపదికగా నిర్మించాయి.

పాత రైలు వంతెనకు కిలోమీటరు దిగువగా నిర్మించిన ఈ వంతెన పొడవు అప్రోచ్ రోడ్డులు గాక 2.9 కిలోమీటర్లు.

ప్రధానమైన వంతెన నిర్మాణానికి 10.5 కోట్లు ఖర్చుకాగా, అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 1.76 కోట్లు ఖర్చు అయింది. ఈ వంతెనలో రోడ్డు వంతెనకు, అప్రోచ్‌రోడ్ల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 3.48 కోట్లు ఖర్చు చేసింది

రాష్ట్రపతికి ఘన స్వాగతం

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పిఠాపురం నాగేశ్వరాయంలో దిగి కారులో ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు వేలాది ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

రాజమండ్రిలో రాష్ట్రపతి రిబ్బన్ కత్తిరించడం ద్వారా రోడ్డు వంతెనకు ప్రారంభోత్సవం చేశారు. అక్కడ రాష్ట్రపతికి రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ తనమోలు వెంకటరావు స్వాగతం చెప్పి పుష్పమాలాలంకృతుని చేశారు.

రాజమండ్రి, ఉభయ గోదావరులకు వెంచిన ప్రజానీకం నేటి తెల్లవారుఝామున నుంచి రాష్ట్రపతి రాకకోసం ఎట్టణంలో వేచివున్నారు. రోడ్డు వంతెన ప్రారంభోత్సవ దృశ్యాన్ని వేలాది ప్రజలు మేడలపై నుంచి, ఎత్తైనప్రదేశాలనుంచి తిలకించారు. రోడ్డువంతెన ప్రారంభోత్సవ సందర్భంలో అక్కడ కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ తనమోలు వెంకటరావు, సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. వి.పి.వి.కె. సత్యనారాయణరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ పట్టాభి రామారావు ప్రభృతులు వున్నారు.

రోడ్డు వంతెనకు ప్రారంభోత్సవం చేసిన తర్వాత రాష్ట్రపతి కారులో వంతెనకు అవతలవున్న కోవ్వూరు వెళ్ళారు.

శ్రీ ఫక్రుద్దీన్ వెంట ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రభృతులు కూడా కొవ్వూరు వెళ్ళారు.

కొవ్వూరు వైపున రైలు వంతెనకు ప్రారంభోత్సవం చేసిన తర్వాత ప్రత్యేక రైలులో రాష్ట్రపతి ప్రభృతులు రాజమండ్రి తిరిగి వచ్చారు.

కొవ్వూరులో రాష్ట్రపతికి అసంఖ్యాకమైన ప్రజలు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి కొవ్వూరువైపు పుట రాగానే రంగురంగుల దుస్తులతో, త్రివర్ణ పతాకాలు చేబూనిన బాలబాలికలు స్వాగతం చెప్పారు.

రాజమండ్రిలో గతరాత్రి వర్షంపడింది. కాని ఈ ఉదయం వాతావరణం బాగానే వుంది.

రాష్ట్రపతి హైదరాబాద్ పయనం

వంతెనకు ప్రారంభోత్సవం చేసిన తర్వాత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళ్ళారు.

శ్రీ అహ్మద్‌తోపాటు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రైల్వేబోర్డు చైర్మన్ శ్రీ జెడ్ పోలీసు, రైల్వే, ఇతర ఉన్నతాధికారులు కూడా హైదరాబాద్ వెళ్లారు.

రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పిన వారిలో తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ పట్టాభిరామారావు జిల్లా కలెక్టర్ శ్రీ రంగారావు, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రాజన్, సి సి సి. మాజీ అధ్యక్షుడు ఇసాయిల్, పెద్దమంది లెజిస్లేటర్లు వున్నారు

హోటల్స్‌లో రద్దీ

రైలు-రోడ్డు వంతెన ప్రారంభోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన వేలాది ప్రజలతో హోటల్స్ కిక్కిరిసిపోయాయి. కొంత మందికి హోటల్స్‌లో స్థానాలు దొరకలేదు.

పెద్దబోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రపతి రాజమండ్రి నుంచి హైదరాబాద్ తిరిగి వెళ్ళిన తర్వాత రెండు, మూడు గంటల వరకు కూడా ప్రధానమైన రోడ్లపై బస్సుల రాకపోకలకు అవరోధాలు తొలగలేదు.

ప్రతి అంగుళానికి పోలీసులు పత్రికల వారికి, సహకార శాఖోద్యోగులకు అవరోధాలు కల్పించారు.

రాష్ట్రపతి ప్రసంగం

గోదావరి నదిపై రైలు-రోడ్డు వంతెనకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేస్తూ ప్రజలు సమైక్యంగా నిలవాలని, మహాత్మా గాంధి నాయకత్వం క్రింద జరిగిన స్వాతంత్ర్య సమరంలో ప్రజలంతా ఎంత ఐకమత్యంతో నడచుకొన్నారో, ఈనాడు కూడా అదే విధంగా కలసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్థికాభివృద్ధి ఫలితాలు గ్రామీణ ప్రజలకు చేరేటట్టు చూడాలని, అలా అయితే గ్రామీణులు ఆనందకరమైన జీవితాన్ని గడపగలరని ఆయన అన్నారు.

ఇందుకు దేశంలో ప్రతి శ్రీ, ప్రతి పురుషుని సహకారం, సద్భావ అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

దేశంలో ప్రతి ఒక్కరికి ఆర్థికాభివృద్ధి ఫలితాలు అందేటట్టు చూడడం సిద్ధసవాలు అని, ధైర్యంతో, విశ్వాసంతో ఈ సవాలును ఎదుర్కొనవలసి ఆయన ఉద్ఘాటించారు

ఈ వంతెన నిర్మాణంలో ఎనిచేసిన ఇంజనీర్లను, సాంకేతిక నిపుణులను, ఇతర సిబ్బందిని, కార్మికులను శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ కొనియాడారు.

భారతీయ ఇంజనీర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, వంతెన నిర్మాణ చరిత్రలో మహోదాత్త విజయం సాధించారని రాష్ట్రపతి ప్రశంసించారు.

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య సమైక్య సాధనలో ఆంధ్రుల పాత్ర

—రాజమండ్రి సభలో రాష్ట్రపతి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, నవంబరు 20— పెక్కు రంగాలలో ఉత్తర, దక్షిణ ప్రాంతాల ప్రజలమధ్య సమైక్యసాధనలో ఆంధ్రులు గొప్ప పాత్ర నిర్వహించారని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రశంసించారు.

గోదావరినదిపై రైలు-రోడ్డు వంతెనకు నేటి ఉదయం ప్రారంభోత్సవం చేస్తూ, సుదీర్ఘమైన ఇండియా చరిత్రలో పెక్కు ప్రధానమైన ఉద్యమాలలో ఆంధ్రులు పాల్గొనడం మాత్రమేగాక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో ఉత్తరాది, దక్షిణాది ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన పాత్ర నిర్వహించారని ఆయన ఉద్ఘాటించారు.

వివిధ రంగాలలో ప్రజాపంథులు ఆంధ్రప్రదేశ్‌లో జన్మించారని, ప్రజా జీవితంలో అత్యున్నత పదవులను అలంకరించారని, అంతేగాకుండా సమకాలీన నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించారని రాష్ట్రపతి కొనియాడారు.

గోదావరి నదీతీరానగల రాజమండ్రి పట్టణం, సాంస్కృతిక ప్రాభవాన్ని గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ కొన్ని శతాబ్దాల నుంచి ఈ పట్టణంలో కళలు, సాంస్కృతి విలసిల్లినవని అన్నారు.

పునరుజ్జీవన ఉద్యమం స్థాపకుడు, సాంఘిక న్యాయంకోసం పోరాడిన శ్రీ కందుకూరి వీరేశలింగం రాజమండ్రిలో జన్మించారని ఆయన అన్నారు. ఆ రోజులలో సమాజాన్నిపట్టి పీడిస్తున్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగాను, స్త్రీ విద్యకోసం, సమాజంలో స్త్రీకి ఉన్నతస్థానం కల్పించడంకోసం ఆయనపోరాడారని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

మహాత్మా గాంధి నాయకత్వాన జరిగిన భారతీయుల్లో స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు గొప్ప పాత్ర నిర్వహించారని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా ఆంధ్రులు మిగతా దేశంలోని తమ సోదరులతోపాటు కృషి చేస్తున్నారని శ్రీ ఫక్రుద్దీన్ ప్రశంసించారు.

నాల్గు సంవత్సరాలలో స్వయం సమృద్ధి సాధన

తన ప్రభుత్వ లక్ష్యమని రాజమండ్రి సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, నవంబరు 20— అన్ని రంగాలలోను ఆంధ్రప్రదేశ్‌ను స్వయం సమృద్ధం చేయడం, రానున్న నాల్గు, ఐదు సంవత్సరాలలో దేశంలో మన రాష్ట్రానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించడం తన ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

గోదావరిపై రైలు-రోడ్డు వంతెన ప్రారంభోత్సవ సందర్భంలో గాంధీ పైదాంలో జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహిస్తూ ఈ మహత్తర లక్ష్యసాధనకు ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందచేయాలని విజ్ఞప్తిచేశారు.

గోదావరి బరాజ్‌కు ప్రపంచ బ్యాంకు సహాయం

గోదావరి బరాజ్ నిర్మాణాన్ని రానున్న నాల్గు సంవత్సరాలలో పూర్తిచేయడానికి ప్రపంచం బ్యాంకు ఋణాన్ని కోరగలనని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్‌కు ఆర్థిక సహాయం

నాగార్జునసాగర్, రాష్ట్రంలో ఇతర విద్యుత్ ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా తాను రాష్ట్రపతిని, ప్రధానిని కోరానని, తన విజ్ఞప్తిని వారు సానుభూతితో విన్నారని శ్రీ వెంగళరావు చెప్పుకొచ్చారు

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ తనమోలు వెంకటరావు కూడా ప్రసంగించారు గోదావరిపై రైలు-రోడ్డు వంతెన జాతీయ సమైక్యానికి ప్రతీక అని, ఇది ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య రవాణా సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదని ఆయనఅన్నారు.

విమానయాన సమస్యపై నిపుణుల కమిటీల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 20— ఒక దేశం, మైగా మరొకదేశం విమానాలు వెళ్ళడానికి, విమాన సర్వీసులు రెండు దేశాలమధ్య పునరుద్ధరించడానికి సంబంధించి ఇండియా, పాకిస్తాన్ దేశాల ప్రతినిధివర్గాలు నియమించిన నిపుణుల కమిటీలు చర్చలు ప్రారంభించాయి. చర్చలు ఇస్లామాబాద్‌లో నేటి ఉదయం ప్రారంభమైనట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

ఉభయ దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖల వ్యాయవహారాదారుల కమిటీ ఒకటి, రెండు దేశాల పౌరవిమానయాన డైరెక్టరు జనరల్స్ కమిటీ మరొకటి ఏర్పాటుచేశారు.

ఉభయ దేశాల మధ్య విమానయానం, విమాన సర్వీసులకు సంబంధించిన విషయాలపై ఒప్పందం చిత్రాలను నిన్న రెండు దేశాల ప్రతినిధివర్గాల నాయకులు అమోదించిన అదేశాల ప్రాతిపదికగా ఈ రెండు కమిటీలు రూపొందిస్తాయి.

రాష్ట్రంలో లోకం తీరు

"ఆ మునిసిపాలిటీ వాళ్ళు, ఆ పన్నులు ఏవో మాలాంటి అడ్డెకున్నవాళ్ళమిదనే వేస్తే బాగుండును. మీ హౌస్ ఓనర్ల మీద వేయడం, మీరేమో, మీ పన్ను, వాళ్ళ పన్ను కలిపి, మామీద వేయడం....!"

రాష్ట్రపతి హైదరాబాద్ రాక

హైదరాబాద్, నవంబర్ 20— రాజమండ్రివద్ద గోదావరి నదిపై నేటి ఉదయం రైలు-రోడు వంతెనకు ప్రారంభోత్సవం చేసిన తర్వాత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేటి సాయంత్రం ఇక్కడకు తిరిగి వచ్చారు.

రాజమండ్రిలో కోలాహల దృశ్యాలు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేకప్రతినిధి)

రాజమండ్రి, నవంబరు 20— 'ఆంధ్ర సాంస్కృతిక రాజధాని'గా పేరుగాంచి, ఎపిల్ గోదావరి నదీతీరానగల రాజమండ్రి పట్టణం నేడు మానవ సముద్రంపలే దాసి చింది.

రాజమండ్రి చరిత్రలో మహత్తరమైన రైలు-రోడ్డుల తన ప్రారంభోత్సవా ప్రతిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి లక్షలాది ప్రజలు నేటి తెల్లవారుఝామునుంచి రాజమండ్రి రావడం ప్రారంభించారు

ఉదయంసుమారు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పైలట్ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాలు మిగ్‌లో దిగి తమ ఆధ్యక్షులు మిగ్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానికి బయలుదేరారు. ఈ సమ సమూహం గురించి కూడా ప్రస్తావించారు.

ఈ అసంఖ్యాక ప్రజల క్రమశిక్షణతో వ్యవహరించినందుకు రాష్ట్రపతి ప్రశంసించారు.

ఇటీవలి నెలలో తన సొంత రాష్ట్రమైన బీహార్‌లో అసంఖ్యాకమైన ప్రజల జీవితాన్ని అలముకున్నట్టి వర్షాలు మంత్రి శ్రీ మిశ్రా మాట్లాడుతూ, ప్రజల ప్రెసిడెంట్‌ను చూడడానికి ఇంత అసంఖ్యాకంగా ప్రజలు రావడాన్ని మొట్టమొదటిగా నేడే తిలకించాను" అని అన్నారు.

హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి ఆగమనం

హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి పట్నాన ప్రత్యేక విమానం ఇక్కడకు 20 కిలోమీటర్ల దూరంలోవున్న పుదుర పూడి విమానాశ్రయానికి చేరగా నేటి ఉదయం 9-45 గంటలకు చేరింది. అక్కడినుంచి రాష్ట్రపతి ఇక్కడకురావడానికి 20 నిమిషాలు పట్టింది. రాజమండ్రిపైన ఆయన రోడ్డు వంతెనకు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

అక్కడి నుంచి రాష్ట్రపతి కొవ్వూరువైపు పుట చేరడానికి మరి ఎనిమిదిన్నర పట్టింది. కొవ్వూరు వైపున లంగల రైలువంతెనకు ప్రారంభోత్సవం చేశారు. కొవ్వూరునుంచి రాష్ట్రపతి, ఆయన బృందం ప్రత్యేక రైలులో రాజమండ్రి వచ్చారు. ఇందుకు 15 నిమిషాలు పట్టింది.

రాజమండ్రిలో ఎత్తుగా ఆప్ తిక అభిముఖంగా వున్న మైదాన లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రపతి ప్రసంగించారు.

గోదావరి ఎక్స్‌ప్రెస్

డిసెంబర్ 1 నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, నవంబరు 20— డిసెంబరు ఒకటవ తేదీ నుంచి విశాఖపట్నం, హైదరాబాద్‌ల మధ్య గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెడుతున్నట్టు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడిక్కడ హామీనిచ్చారు.

గోదావరినదిపై రైలు-రోడు వంతెన నేడు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ఇక్కడ ఒకబహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ విషయం ప్రకటించారు.

నడికూడి-బీబీనగర్ రైలుమార్గం నిర్మాణం

నిర్ణీత కాలంలో పూర్తికాగలదని రాజమండ్రి సభలో శ్రీ మిశ్రా హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

రాజమండ్రి, నవంబరు 20— నడికూడి-బీబీనగర్ రైలుమార్గం నిర్మాణంముందుగా నిర్ణయించినట్టుగా నిర్ణీత వ్యవధిలో పూర్తి కాలదని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడిక్కడ హామీనిచ్చారు.

గోదావరినదిపై రైలు-రోడు వంతెన నేడు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ఇక్కడ ఒకబహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ విషయం ప్రకటించారు.

ఆహార ధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం!

ఆహార ధాన్యాల, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టినట్టు శ్రీ జగ్జీవన్‌రాం ప్రకటించారు.

లైసెన్సు కుంభకోణం కేసు

నల్గురు కేంద్ర మంత్రులపై సభాహక్కుల ఉల్లంఘన ఆరోపణ: లోకసభలో ప్రతిపక్ష నాయకుల ప్రస్తావన

న్యూఢిల్లీ, నవంబర్ 20— ది గుమతి లైసెన్సుల కుంభకోణం సందర్భంలో సభా హక్కులను ఉల్లంఘించినందుకు, సభను దిక్కరించినందుకు సర్దార్ కేంద్ర మంత్రులను మందలించాలని నేడు లోకసభలో సర్దార్ ప్రతిపక్ష నాయకులు కోరారు.

కోర్టుద్వారా తీసికొనే చర్యలకు భంగం కలగకుండా శ్రీ తుల్ మోహన్‌రామ్ సమక్షం గురించి విచారణ జరపడానికి సభా హక్కుల కమిటీని నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీ మధులిమాయే, శ్రీ జ్యోతిర్మయి బసు, శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీ ఎ బి. బాక్‌పాయ్ నేడు మాట్లాడుతూ, దిగువస్థాయి లైసెన్సుల కుంభకోణం కేసు విషయంలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్. గోఖలే, హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. ఛటోపాధ్యాయ దురుద్దేశంతో వ్యవహరిస్తూ సభవారికి ఇచ్చిన హామీలను తుంగలతొక్కుతున్నారని ఆరోపించారు.

ప్రారంభంలో శ్రీ తుల్ మోహన్‌రామ్ నుంచి వచ్చిన ఒక లేఖను స్పీకర్ సభలో చదివి వినిపించారు. ఈ వివాదం ప్రస్తుతం కోర్టు ముందు వున్న దృష్ట్యా తన వాదానికి ఏవిధమైన నష్టం కలగకుండా వుండడానికి సభలో చర్చ జరపవద్దని ఆయన తన లేఖలో కోరారు. ఈ లేఖను సభ్యులకు అందజేయడానికి స్పీకర్ అంగీకరించారు.

అంతట శ్రీ లిమాయే శ్రీ బసు లేవి క్రిందటి సెప్టెంబర్‌లో ఈ వ్యవహారాన్ని గురించి చర్చించినప్పుడు అప్పటి హోం మంత్రి శ్రీ దీక్షిత్, న్యాయ శాఖ మంత్రి పి. బి. ఐ దర్యాప్తు పూర్తవగానే ప్రభుత్వం సకల విషయాలను సభ ముందు పెట్టి దాని సలహాను కోరగలమని స్పష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు.

ఈ పవిత్రమైన హామీని లక్ష్యపెట్టకుండా ప్రభుత్వం కోర్టుకు వెళ్ళిందని, అందువల్ల ప్రభుత్వం సభా హక్కులను ఉల్లంఘించడమే కాకుండా సభను దిక్కరించడం కూడా జరిగిందని వారు ఆరోపించారు.

శ్రీ లిమాయే ప్రభుత్వం తీసికొన్న ఈ చర్య దురుద్దేశపూర్వకమైనదని అభివర్ణిస్తూ, తన పక్షంలో ఒకరైన శ్రీ తుల్ మోహన్‌రామ్ సమక్షంపై హక్కుల కమిటీ ద్వారా చేయగల పార్లమెంట్ నిర్ణయాన్ని అనుసరించడం సభను నివారించడంలో తనకు ఎలివిధమైన స్వార్థం గోచరిస్తడం లేదన్నారు.

శ్రీ బసు మాట్లాడుతూ ఈ ఉదంతంలో శ్రీ తుల్ మోహన్‌రామ్ కేవలం ఒక పాదనమాత్రమేనని, మొత్తం వ్యవహారం అక్బర్ రోడ్డులోవున్న ఒకమంత్రి బంగళాలో తయారైందని ఆరోపించారు.

ఈ మంత్రి ఎవరో కాదని, ఆధునిక శ్రీ ఎల్. ఎన్. మిశ్రాయే అని శ్రీ బసు చెప్పారు.

ఈ వ్యవహారాన్ని వంత్ప్రకరంగా పరిష్కరించకపోతే సభా కార్యక్రమాలను జరగనివ్వలేమని ప్రతిపక్ష నాయకులు పేర్కొనడం ఈ అంశాన్ని ఫలా హక్కుల కమిటీకిగాక, ప్రత్యేకమైన పార్లమెంటరీ కమిటీకిగాని నివేదించాలని వారు కోరారు.

శ్రీ బసు ఈ కుంభకోణంతో శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు సంబంధంలేదని ఆరోపిస్తూ, దానినంతటిని వెనుకవుండి నడిపే వ్యక్తి ఆయనేనని పేర్కొన్నారు.

దాదాపు రెండు గంటలపాటు చర్చ జరిగిన తర్వాత సభాహక్కుల సమస్యపై పరిశీలనను స్పీకర్ రేపటివరకు వాయిదా వేశారు.

హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏ క్షణంలోనైనా ప్రకటన చేయడానికి తాను సంసిద్ధంగావున్నట్టు చెప్పారు.

శ్రీ జయప్రకాశ్‌తో నేడే శ్రీ కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 20— సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కామరాజ్ రేపు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో ఇక్కడ కలుసుకుని బీహార్ పరిస్థితిని, అసెంబ్లీ రద్దుచేయాలన్న ఉద్యమం విషయాలను గురించి చర్చించగలరని అనుకుంటున్నారు.

శ్రీ నారాయణ్ రేపు ఇక్కడకు రావలసి వుంది

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

మెకానిక్ బంక్షన్, బాబా గార్డెన్స్, విశాఖపట్నం * 110, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్

ప్రభుత్వంచే గుర్తింపబడిన

ఈ దిగువ కోర్సులకు/ ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా/ స్వయముగా శిక్షణపొందుటకు ప్రవేశములకలదు. అప్లికేషన్ ఫారములకోసమై ప్రాస్పెక్టసు ఖరీదు రు.3/లేకపు. 3-50 M. O. ద్వారా

1. A. M. I. E.:— స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్) — స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్):—స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)

ఈ కోర్సులన్నీ B. E. డిగ్రీకి సమానము.

6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., L.M.E., L.E.E. & L.E.C.E — (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8. Automobile Mechanic Course.
9. Refrigeration & Airconditioning

ప్రవేశ అర్హత — మెట్రిక్, ఇంటర్‌మీడియట్, టి యస్.సి., ఇంజినీరింగ్ డిప్లొమా. మెట్రిక్ కావాలు 8,9 కోర్సులకు అర్హులు

సౌకర్యములు — లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి. బాలికలకు, మరియు పిల్లలు తరగతులకు స్కాలర్ షిప్పులు

ఆఫీసు వేళలు :- ప్రిన్సిపాల్
8 A.M. TO 1 P.M. & 5 P.M. TO 8 P.M.
B. N REDDY, B.E.,M.I.E.
చీఫ్ ఇంజినీర్ (Retd.)
సికింద్రాబాద్

గమనిక : సరకమయిన హాస్టల్ శిక్షణ ఇవ్వబడును

1974 నవంబర్ 21 గురువారం	1974 నవంబర్ 22 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక శు॥ సప్తమి: మ॥ 12-00 ధనిష్ఠ. తె॥ 4-40 వర్జ్యం: ఉ॥ 8-27 మంచి 8-14 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక శు॥ అష్టమి ఉ॥ 7-0 శతభిషం. వా॥ రి వర్జ్యం: మ॥ 12-39 నుంచి 2-5 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రపతి ఉత్తర్వు

ప్రభుత్వం ఆంతరంగిక భద్రతా చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నదని ఇప్పటికే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కాగా, మొన్నటి రాష్ట్రపతి ఉత్తర్వును అది తీవ్రంగా వ్యతిరేకించడంలో ఆశ్చర్యం లేదు.

దేశంలో ఆత్యయిక పరిస్థితి అమలులో వున్నది. దీన్ని అవకాశంగా తీసుకుని రాజ్యాంగంలోని కొన్ని ప్రాథమిక స్వాతంత్ర్యాలను తాత్కాలికంగా నిలుపుచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త ఉత్తర్వును జారీ చేసింది. దీన్ని అనుసరించి దొంగ రవాణా నేరాలకు, విదేశీ మారకపు ద్రవ్యానికి సంబంధించిన నేరాలకు ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు అయినవారు తమ నిర్బంధ కారణాలను సవాలుచేస్తూ కోర్టులకు ఎక్కడానికి వీలు లేదు.

ఇది అసాధారణమైన ఉత్తర్వు అనడంలో సందేహం లేదు. ఆంతరంగిక భద్రతా చట్టమే పౌరుల హక్కులను కొంతవరకు హరిస్తున్నట్టిది. ఇప్పుడు ఆ చట్టం క్రింద అరెస్టయినవారు కోర్టుకు వెళ్ళడానికి వీలు కూడా లేకుండా చేయడం మరింతగా పౌరుల హక్కులను హరించడం కాగలదు.

అయితే, గత్యంతరం లేని పరిస్థితిలోనే ఇటి ఉత్తర్వును కేంద్రం జారీచేయవలసి వచ్చిందని అనుకోవలసి వస్తున్నది దొంగ రవాణా మొదలైన నేరాలకు ఇటీవల ప్రభుత్వం పెక్కు మందిని అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టు చేసింది. ఇందుకు వీలుగా ఆ చట్టాన్ని సవరించింది కూడా. అయితే, ఆ విధమైన అరెస్టులకు ప్రభుత్వం సరైన కారణాలను చూపించలేకపోయిందనే కారణాన కోర్టులు కొందరు నిర్బంధితులను విడుదల చేశాయి. ఈ పరిణామం కొనసాగితే, దొంగ రవాణాను అరికట్టడానికి తాను గైకొంటున్న చర్యలు వమ్ము కాగలవన్న భయంతో నిర్బంధితులు ఆరు నెలలపాటు కోర్టులకు వెళ్ళకుండా నిరోధిస్తూ ప్రభుత్వం కొత్త ఉత్తర్వును జారీ చేసింది.

ఈ ఉత్తర్వు దొంగరవాణా నేరస్థులకు, విదేశీ ద్రవ్యానికి సంబంధించిన నేరస్థులకు మాత్రమే వర్తింపజేయగలమని ప్రభుత్వం హామీ ఇస్తున్నది. కాని, ప్రతిపక్షాలు ఈ హామీని విశ్వసించడానికి సిద్ధంగా లేవు. ఆంతరంగిక భద్రతా చట్టాన్ని మొదటగా ప్రవేశపెట్టినప్పుడు, దాన్ని దేశద్రోహ నేరాలపట్ల మాత్రమే వినియోగించనున్నట్టు ప్రభుత్వం అప్పటిలో హామీ ఇచ్చినప్పటికి, పరిపెక్కు సందర్భాలలో సయితం — సమ్మెలు, ప్రజాందోళనలు మొదలైన సందర్భాలలో సయితం — దాన్ని వినియోగించడం జరిగింది. అందువల్ల ప్రభుత్వం ఇప్పటి కొత్త ఉత్తర్వును కూడా అదేవిధంగా దుర్వినియోగించబోదని హామీ ఎక్కడుస్నదని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారంలో వున్నవారికి దొంగ రవాణాదారులతోగల సంబంధాలను కప్పిపుచ్చుకొనడానికే ఈ ఉత్తర్వు జారీచేసినట్టు కూడా అవి ఆరోపిస్తున్నాయి.

ఈ ఆరోపణ నిజం కాకపోవచ్చుగాని, ప్రాథమిక స్వాతంత్ర్యాలను తాత్కాలికంగానైనా నిలుపుచేయడాన్ని అనుచితంగానే పరిగణించాలి. దొంగ రవాణా వంటి ఆర్థిక నేరాలలో పాల్గొనే వారిని నిర్బంధించడం పట్ల ఎవరికీ వ్యతిరేకత వుండ నక్కరలేదు కాని ఆ విధంగా నిర్బంధించినప్పుడు అందుకు నిర్దుష్టమైన కారణాలను ప్రభుత్వం చూపగలగాలి. అంతేకాక, వారిని కోర్టులో విచారణకు వీలైనంత త్వరలో ప్రవేశపెట్టగలగాలి. ఈ రెండు పనులు చేయలేనప్పుడు చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేయ చ్చుననే విమర్శకు ఆస్కారం మిగిలిపోతుంది.

రాజమండ్రివద్ద కొత్త వంతెన ప్రారంభం

1 వ పేజీ తరువాయి

ఈ దేశంలో తయారైన ఉక్కుతో ఇండియాలో నిర్మించిన వంతెనలలో ఇది మొట్టమొదటి వంతెన కావడం ఎంతో సరళమని ఆయన అన్నారు.

"అత్యంతాధునికమైన కాంటి లివర్ పద్ధతిలో నిర్మించిన స్టీల్ గిర్డర్సు వంతెన తయారైన "హైడ్రోస్టీల్" ఉక్కు వినియోగించడం ముదావహమని రాష్ట్రపతి ప్రశంసించారు

ఇది ఇంజనీర్ల అసమాన ప్రతిభకు నిదర్శనమని. ఇందుకు మనమంతా గర్వించవచ్చునని ఆయన అన్నారు

"ఇది ధైర్యంతో, దృఢ సంకల్పంతో, శ్రద్ధతో పురోగమించాలన్న జాతి లక్ష్యానికి ప్రతీకగా నేను పరిగణిస్తున్నాను అని శ్రీ ఫక్రుద్దీన్ ఉద్ఘాటించారు.

భారత రైల్వేల పాత్ర

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఆర్థిక సాంఘిక పారిశ్రామికాభివృద్ధిలో భారతీయ రైల్వేలు నిర్వహించిన పాత్రను గురించి ఆయన ప్రస్తావించారు. రైల్వే వారు మహాయుద్ధపై వంతెనలు నిర్మించారని, నానాటికీ పెరుగుతున్న పట్టణాలను, నగరాలను కలిపారని ఆయన చెప్పారు.

ఈ వంతెన ఈ ప్రాంతపు అవసరాలను తీర్చగలదని, భారత రైల్వేల ప్రధాన మార్గాలలో ఎక్కువ రద్దీగలవాటిలో ఒకటైన మద్రాసు-కలకత్తా మార్గంలో రవాణా ఆశరోవాలను తగ్గించ గలదని ఆయన అన్నారు.

గత 25 సంవత్సరాలుగా మన భౌతిక వనరులను అభివృద్ధి చేసుకొని సౌభాగ్యవంతమైన దేశంగా తీర్చిదిద్దుకొనడానికి యత్నిస్తున్నామని ఆయన అన్నారు పారిశ్రామికీకరణ ఏపరంపై పురోగమిస్తున్నామని, పెక్కు పెద్ద ప్రాజెక్టులను అమలుపరచుకొనగలిగామని శ్రీ ఫక్రుద్దీన్ ఉద్ఘాటించారు.

కులం, మతం, వర్ణ వివక్షణ లేకుండా ప్రతి పౌరుడు సమాన హక్కులు కలిగి వుండే సోషలిస్టు, ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యానికి పునాదులు వేశామని ఆయన అన్నారు.

వ్యవసాయ, పారిశ్రామిక, సాంకేతిక శాస్త్రీయ రంగాలలో అపారమైన పురోభివృద్ధిని సాధించామని ఆయన అన్నారు.

భారీ పరిశ్రమలను అభివృద్ధి చేసినంత మాత్రాన దేశంలో కోట్లాది ప్రజల సమస్యలను పరిష్కరించడాలమని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తికి అత్యధిక ప్రాధాన్యమివ్వవలసి వుంటుందని ఆయన అన్నారు. గ్రామీణ కుటీర పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయవలసి వుంటుందని ఆయన చెప్పారు. భారీ పరిశ్రమలను సమాన స్థాయిలో అభివృద్ధి సాధించవలసి వుంటుందని ఆయన అన్నారు

వ్యవసాయ పరిశ్రమలు

ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పరిశ్రమలను నెలకొల్పుకొనాలని, వాటి ద్వారా అంగబలాన్ని, వనరులను మరింత హేతుగా వినియోగించుకొనవచ్చునని ఆయన అన్నారు.

ఇవి ప్రజలకు ఎక్కువ ఉపాధి కల్పించడానికి తోడ్పడగలవని ఆయన అన్నారు. వ్యవసాయ పునాది బలంగా లేని పక్షంలో, మన పరిశ్రమలకు తగిన ప్రాతిపదిక వుండబోదని ఆయన హెచ్చరించారు

ఆహారరంగంలో విఫలమైతే అన్ని రంగాలలోను దెబ్బతినగలదని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ హెచ్చరించారు.

రాష్ట్రపతి తన ప్రసంగాన్ని ముగిస్తూ ఇలా అన్నారు

"మీరు నాపట్ల చూపిన ఆదరాభిమానాలకు నా కృతజ్ఞతలు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత సుఖసంతోషం చేకూరాలని నా ఆకాంక్ష"

శ్రీ మిశ్రా ప్రసంగం

రైల్వే మంత్రి శ్రీ ఎల్.ఎన్ మిశ్రా ప్రసంగిస్తూ బృహత్తరమైన గోదావరి నదిపై అత్యంత ప్రమాదమైన ఈ వంతెన నిర్మాణంలో ఈ ప్రాంతం ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు ఈ వంతెన నిర్మాణంవల్ల కొన్ని శతాబ్దాలుగా రోడ్డు రైలు రవాణాలో ఏర్పడిన అవరోధాలు తొలగిపోయాయని ఆయన చెప్పారు

దేశంలో రద్దీగావుండే రైలు మార్గాలలో ఒకటైన మద్రాసు-హౌరా రైలు మార్గంలో రద్దీతగ్గి త్వరితంగా రవాణాకు అవకాశాలు పెరిగాయని ఆయన అన్నారు

ఈ వంతెన నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లను ఆయన ప్రశంసించారు. ఈ వంతెనను పూర్తిచేయడంలో వారు సాధించిన విజయాలకు దేశ ప్రజలంతా గర్వించవలసివుంటుందని ఆయన అన్నారు.

ఆసియాలో అతిపొడవైన ఈ వంతెన సమూనాను దూరాంచిందడంలోను, నిర్మాణంలోను దేశీయ విజ్ఞానాన్ని వినియోగించడం హర్షదాయకమని ఆయన అన్నారు ఈ వంతెన నిర్మాణాన్ని ఎది సంవత్సరాలలో పూర్తిచేసినట్టు శ్రీ మిశ్రా తెలియజేశారు.

ఈ వంతెనపై రాకపోకలు ప్రారంభమైన ఈ రోజు ఈ ప్రాంతం ప్రజలందరికి శుభదినమని శ్రీ మిశ్రా అన్నారు

రైల్వేలకుకూడా ఈరోజు శుభదినమని ఈ వంతెన మనరైల్వేఇంజనీర్లుసాధించిన ఘనవిజయమని ఆయన ప్రశంసించారు. ఈ వంతెన నిర్మాణంలో ఎన్నో సమస్యలను రైల్వే ఇంజనీర్లు తమ నైపుణ్యంవల్ల, బుద్ధికుశలతవల్ల పరిష్కరించగలిగారని, ఎంతో లోతున పునాదులు నిర్మించడం ఉక్కు దూలాలను తయారుచేసి అమర్చడం మొదలైన పనులలో ఎదురైన సమస్యలను వీరు ఎంతో నేర్పుతో పరిష్కరించారని శ్రీ మిశ్రా అన్నారు.

రైలు వంతెన నిర్మాణం ఒక వంక జరుగుతుండగా రోడ్డు మార్గానికి కూడా వంతెనలో అవకాశం వుండాలని నిర్ణయించడంవల్ల వంతెన సమూనాను మార్చవలసి వచ్చిందని. అదే దీని నిర్మాణం ఆలస్యానికి కొనసాగడానికి కారణమని రైల్వే మంత్రి చెప్పారు

అంతేకాక, ఈ వంతెనకు ఉద్దేశించిన సామగ్రి రెండు సందర్భాలలో ఇతర ప్రాజెక్టులకు తరలించవలసి వచ్చిందని. 1969 లో ఒంగోలు దగ్గర రైలు మార్గాలు గంగు ఎడిగడంవల్ల ఆ మార్గంలో రైళ్ళ రాకపోకలను పునరుద్ధరించడానికి ఈ వంతెనకు సంబంధించిన కొంత సామగ్రి అక్కడకు మరలించారని ఆయన వివరించారు.

మరొకసారి 1972 లో బంగ్లాదేశ్‌లో ఒక వంతెన పునరుద్ధరించడానికి కూడా ఇక్కడ సామగ్రిని అక్కడకు తరలించడం జరిగిందని ఆయన అన్నారు.

"జాతీయ సమైక్యతకు చిహ్నం"

ఈ వంతెన పని జాతీయ సమైక్యతకు చిహ్నమని ఆయన అన్నారు. మహారాష్ట్ర, ఎంజాబ్, హరియానా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళవంటి అనేక రాష్ట్రాలకు చెందిన అనుభవజ్ఞులు ఎంతోమంది భాషా భేదాలను విస్మరించి ఈ వంతెన పునాది నిర్మించారని ఆయన ఉద్ఘాటించారు.

ఈ వంతెనవల్ల ఈ ప్రాంతంలో సుఖసంపదలతో కూడిన నవశకారంభం జరుగుతుందని. దేశ ఉత్తర దక్షిణ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు ఎటిష్ఠం కాగలవని తాను గట్టిగా విశ్వసిస్తున్నానని శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

చెరకు ధరల పట్ల రాష్ట్ర ప్రభుత్వాల అసంతృప్తి

రాజ్యసభలో మంత్రి షా నవాజ్‌ఖాన్ వెల్లడి

న్యూఢిల్లీ నవంబరు 20— కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన చెరకు ధరల పట్ల కొన్ని రాష్ట్రప్రభుత్వాలు అసంతృప్తి ప్రకటించినట్టు కేంద్ర వ్యవసాయం, ఆహార గోదామ్ శాఖల సహాయ మంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ నేడు రాజ్యసభలో ధృవీకరించారు.

ఆయ శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రికి పంపిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో చెరకు ఉత్పత్తికి అవసరమయ్యే నీరు, విద్యుత్తుకి సంబంధించిన టారిఫ్ రేట్లు పెరుగుదల కారణంగా రైతులలో అసంతృప్తి ప్రబలినట్టు ప్రభుత్వానికి కొన్ని వార్తలు అందినట్టు పేర్కొన్నారు.

చెరకు ధర నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

అగ్రికల్చరల్ ప్రైసెస్ కమిషన్ సిఫారసుల ప్రాతిపదికపై ధరలను నిర్ణయించడం జరిగిందని ఈ సందర్భంలో ఉత్పత్తి ఖర్చులలోపాటు కనీస అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు

బెంగుళూరులో విద్యార్థి ప్రదర్శనలు

బెంగుళూరు నవంబరు 20— వెస్టిండీస్‌తో జరుగనున్న మొదటి క్రికెట్ టెస్ట్ పోటీలో శ్రీ బిషన్‌సింగ్ బేడిని ఇండియా జట్టులో తీసుకోనందుకు విరసనగా నిన్న ఇక్కడ 500 మంది విద్యార్థులు తరగతులు బహిష్కరించి ప్రదర్శనలు జరిపారు.

వారు వాహనాలను నిలుపుచేసి శ్రీ బేడీ అనుకూల నినాదాలు చేశారు. కొందరు విద్యార్థులు బస్‌లపై రాళ్ళు విసరగా పోలీసులు వారిని తరిమివేశారు.

కె. సి. పి. కార్మికులతో యాజమాన్యం ఒప్పందం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 20— ఉయ్యూరులోని కె. సి. పి. లిమిటెడ్ సంస్థ యాజమాన్యం గత సోమవారంనాడు సంస్థ కార్మికసంఘంతో కార్మికుల వేతనాల సవరణ విషయంలో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ కమిషనరేటు అందినసమాచారంలో తెలుపబడినది ఉత్తరప్రదేశ్ కార్మిక మంత్రి ఇచ్చిన ఆదేశాల ప్రాతిపదికపై కార్మికుల వేతనాలను సవరించడానికి కె. సి. పి. లిమిటెడ్ యాజమాన్యం అంగీకరించింది.

ఈ ఒప్పందం ప్రకారం సంస్థలోని బహిష్కృతులు కాకుండగిరికి చెందిన కార్మికులకు గత అక్టోబరు ఒకటవ తేదీ నుంచి నెలకు 306 రూపాయల వేతనం లభిస్తుంది. డి. ఎ. రేటును పెంచడం జరిగింది. పనిలో నిపుణతలేని కార్మికులకు ఇచ్చే రిటైనింగ్ అలవెన్సు రేటు 10 శాతం మేరకు పెరిగింది.

తణుకులోని ఆంధ్ర సుగర్స్, బాగిల్లా లోని వి. వి. ఎస్. సుగర్స్, చెలూడులోని సర్వరాయ సుగర్సు సంస్థలు కార్మికులతో ఈ మాదిరి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్టు కె. సి. పి. లిమిటెడ్ సంస్థ యాజమాన్యం ప్రతినిధులు లేబర్ కమిషనర్‌కు చెప్పారు

రిపోర్టర్ సత్యం

జయప్రకాశ్‌గారు పోటీ ప్రభుత్వం పెడతారట. మీరు అందులో మంత్రి పదవికోసం ప్రయత్నించరాదూ ?

జాపనీస్ చక్రవర్తితో ప్రెసిడెంట్ ఫోర్డ్ భేటి

టోక్యో, నవంబర్ 20— జాపనీస్ చక్రవర్తి హిరోహితోను అమెరికా ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ నిన్న కలుసుకున్నారు. జపాన్ చక్రవర్తిని జపాన్‌లో అమెరికన్ ప్రెసిడెంట్ కలుసుకోవడం ఇదే ప్రథమం. 71 సంవత్సరాల వయోవృద్ధుడైన జపాన్ చక్రవర్తి శ్రీ ఫోర్డ్‌ను తన భవనానికి తీసుకొని వెళ్ళారు.

దేశంలో పలుచోట్ల కొరత పరిస్థితులు

దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటనకు అగత్యం లేదని రాజ్యసభలో మంత్రి శ్రీ షిండే వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 20—దేశంలో ఎక్కువ ప్రాంతాలలో కొరత పరిస్థితులు వున్నప్పటికీ, వాటిని దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించవలసినంత ప్రమాదం లేదని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

జనసంఘం సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పురికొంతమంది సభ్యులకు ఆయన సమాధానమిస్తూ నూటికి నూరు శాతం ఏంటలు ఫేలైతే, పూర్తిగా కొరత ఏర్పడుతున్నప్పుడే దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించాలని అన్నారు.

కరవు ప్రాంతాలను ప్రకటించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలని శ్రీ షిండే అన్నారు. ఇంతవరకు ఏ రాష్ట్రం కరవు ప్రాంతాన్ని ప్రకటించ లేదని ఆయన తెలిపారు

అయితే, తొమ్మిది రాష్ట్రాలలోని వంద జిల్లాలలో సహాయక చర్యలు అమలు జరుగుతున్నాయని అక్కడ దుర్భిక్ష పరిస్థితులవల్ల లేక వరదల వల్ల తీవ్రపరిస్థితులు ఏర్పడినాయన్నారు.

ఈశాన్య ప్రాంతంలో అధిక వర్షాలవల్ల, గుజరాత్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లోని కొన్నిప్రాంతాలు, రాజస్థాన్, బీహార్, యు.పి.లోని తూర్పు ప్రాంతం, హరియానా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వర్షాభావంవల్ల పంటలు దెబ్బతినడం, కొరత పరిస్థితులు ఏర్పడినట్టు మంత్రి చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆకలి బాధవల్ల తల్లులు పిల్లలను అమ్ముకుంటున్నారని శ్రీ నిరేన్ ఘోష్ చేసిన ఆరోపణను ఆ రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని మంత్రి చెప్పారు

దేశంలో పరిస్థితులను కొన్ని విదేశీ వార్తా సంస్థలు అతిశయోక్తిగా చిత్రిస్తున్నాయని శ్రీ షిండే అంగీకరించారు.

18 లక్షల 60 వేల టన్నుల గోధుమ సేకరణ

ఈ ఏడాది నవంబరు 18 నాటికి 18లక్షల 60 వేల టన్నుల గోధుమ సేకరించినట్టు శ్రీ షిండే వెల్లడించారు.

1974-75 రాబీ సీజన్‌లో రాష్ట్రాలలో సేకరణ లక్ష్యాలను నిర్ణయించలేదని ఆయన తెలియజేశారు

98 వేల టన్నుల అక్రమ నిల్వల వెలికితీత

ఈ ఏడాది జనవరినుంచి ఇప్పటివరకు దేశం మొత్తంమీద 98 వేల టన్నుల ఆహారధాన్యాల అక్రమ నిల్వలను వెలికితీసినట్టు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 55 వేల దాడులు నిర్వహించాయన్నారు.

దాడుల సందర్భంగా 5892 మందిని అరెస్టు చేశామని. ఈ అరెస్టులవల్ల ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయని మంత్రి చెప్పారు.

అక్రమ నిల్వల వెలికితీతను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడంలేదని శ్రీ చంద్రశేఖర్ చేసిన ఆరోపణను మంత్రి తిరస్కరించారు.

హోటళ్లలో రేట్లపై వాగ్వివాదం

ఆంధ్రప్రదేశ్‌లో అదుపులేకుండా ఎల్లప్పుడు ఆహారపదార్థాల, నిత్యావసర వస్తువుల ధరపరులు ఆకాశాన్ని అంటేది విశాఖపట్టణంలోనే అన్నది నగ్నసత్యం. ధరలను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకారంగా, నిత్యం వేధిస్తున్న వినిమయదాడుల సమస్యల పరిష్కారం కోసం సంవత్సరం క్రితం ఏర్పడిన విశాఖ వినిమయదాడుల మండలి తనకు ప్రభుత్వ సహకారం లేదు సరికదా, తాను చేస్తున్న కృషికి రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా అడ్డు తగులుతున్నట్టు ఆరోపిస్తున్నది

ఇటీవల మండలి ఆహారంలో, కల్తీ పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమం జరిపింది. మండలి సభ్యుడు, కల్తీ ఆహార పదార్థాల సమూనాలు తీయడంలో పురపాలక సంఘాధికారులకు తోడ్పడ్డారు. వీరికోడు దక్షతగల యువకుడు. పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసరు శ్రీ సి. డి. అర్స్, ఆహార పదార్థాల కల్తీల సమూనాలను వెలికి తీయడానికి ఉపక్రమించి, చివరకు విసుర్లాహం పొందవలసివచ్చింది. దీనికి కారణం వర్తకులలో తీవ్ర సంచలనం కలిగి, కొందరుమంది వర్తకులు హైదరాబాద్ వరకు తమ రాజకీయ నాయకులచుట్టూ ప్రదక్షిణాలు చేసి తిరిగి విశాఖపట్టణం వచ్చారు ఇప్పటివరకు పురపాలక సంఘంవారు తీసి, పరీక్షనిమిత్తం పంపించిన సమూనాలు ఏమైనాయో ఎన్నో కల్తీవో తెలియడంలేదు

హోటళ్లలో రేట్ల పెరుగుదల

ఇటీవల వినిమయదారుల మండలి, విశాఖపట్టణంలో తరచు పెరిగిపోతున్న హోటళ్ళలోని తినుబండారాల సమస్యను చేపట్టింది నిజం చెప్పాలంటే, విశాఖపట్టణం హోటళ్ళలోని తినుబండారాం రేట్లు రాష్ట్రంలో ఏ పట్టణంలోనూ లేవు. పైగా, ఒకే సంవత్సరంలో విశాఖపట్టణంలో మూడుసార్లు హోటళ్ళలోని తినుబండారాల రేట్లు పెంచారు. ఒక్కొక్క ఐటమునకు అయిదు నుంచి 15 పైసల వరకు రేట్లు పెంచారు. ఈ విషయంలో విశాఖ వినిమయదారుల మండలి కలుగజేసుకొని, హోటళ్ళలోని తినుబండారాల తయారీకి ఉపయోగించే ఆహారపదార్థాల రేట్లు తగ్గినా, తినుబండారాల రేట్లు ఎందుకు హోటలు యజమానులు తగ్గించడంలేదో అర్థం కావడంలేదని, ఒక పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఒక్కొక్క తినుబండారం రేటులో పదిపైసలు తగ్గించాలని, కప్పు కాఫీకు బదులు 2-25 ల నుంచి రూ. 1-50 లకు తగ్గించాలని, వారం రోజులలో తగ్గించకపోయినట్లయితే హోటళ్ళముందు బహిష్కరణోద్యమం ప్రారంభించవలసి వస్తుందని హెచ్చరించింది

పైగా, విశాఖలోని హోటళ్ళను ఎరిక్షరం, పరికరాలను బట్టి పురపాలక సంఘం వారు ఎ. బి. సి డి తరగతులుగా విభజించాలని, అపరిశుభ్రంగా పదార్థాలను తయారు చేస్తూ, నాసిరకం పదార్థాలను తినుబండారాల తయారీకి ఉపయోగించే హోటళ్ళ లైసెన్సులను పురపాలక సంఘంవారు రద్దుచేయాలని మండలి కోరింది.

మండలి ప్రకటనకు సమాధానంగా హోటలు యజమానుల సంఘం సంవత్సరం నుంచి తగ్గుముఖంలేకుండా ధరలు పెరుగుతున్నాయని. ప్రభుత్వం గోధుమ గోధుమకు సంబంధించిన వస్తువుల మీద కంట్రోలు రద్దుపరచినతరువాత వీటి ధరలు 200 శాతం నుంచి 250 శాతం వరకు పెరిగాయని. ఈ మధ్య వనస్పతి ధర కిలో రెండు రూపాయల వంతున పెరిగిందని, అందుచేత, హోటళ్ళలోని తినుబండారాల రేట్లు పదిపైసల చొప్పున తగ్గించడానికి వీలుపడదని తెలియజేశారు.

పైగా 20 మంది పనిచేస్తున్న హోటళ్ళలోని కార్మికులకు ప్రభుత్వం కార్మికుల జీవిత భీమా పదుపాయాలు, బోనసు, తదితర పదుపాయాలు కలుగజేయడానికి అలోచిస్తున్నట్లు సమయంలో, హోటళ్ళలోని తినుబండారాల ధరలు యజమానులు తగ్గించడానికి వీలుపడదని. కనుక విశాఖవినిమయదారుల మండలి హోటళ్ళలోని తినుబండారాల ధరలు తగ్గించడానికి ఆందోళన ఛేయ్యనవసరంలేదని పేర్కొన్నారు.

హోటలు యజమానులు వివరించిన కారణాలు ప్రజలను తప్పు దారులలో పెడుతున్నాయని సమాధానంగా మండలి ప్రకటన ద్వారా తెలియజేసింది. పైగా, పేరుకెనగమానే ధర రిపైస్తు అయిలు ధరలు 10 శాతం తగ్గాయి. స్వేచ్ఛా విఎటేలో నంబరార ధర 23 శాతం తగ్గిందని, ఇదే విధంగా చింతపండు. మిర్చి ధరలు తగ్గుముఖంపడుతున్నాయని మండలి ఎత్తిచూపింది

బియ్యం, పప్పులు, తదితర సరకుల ధరలు పెరుగుతున్నవన్న వాస్తవాన్ని మండలి ఒప్పుకుంటూ విశాఖ హోటళ్ళలోని తినుబండారాల ధరలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని హోటళ్ళలోని ధరలకన్నా ఎక్కువని. ఈ విధంగా పెంచడానికి కారణమేమిటని హోటలు యజమానులను మండలి ప్రశ్నించినట్టు పైగా, ఒకే తినుబండారం ధర 20 హోటళ్ళలో సర్వే చేస్తే 20 శాతం నుంచి 40 శాతం వరకు తేడా కనిపిస్తున్నదని మండలి తెలియజేసింది.

కనుక, ప్రజల, హోటళ్ళ యజమానుల సౌకర్యాలకు కొంతియతంగా పరిష్కరించుకొనడానికి, విద్యార్థి సంఘాల నాయకులు కార్మికసంఘాల ప్రతినిధులతో, తర్వలకు నిర్దిష్ట కమ్మని వినిమయదారుల మండలి హోటలు యజమానుల సంఘానికి తెలియజేసింది.

మండలి పత్రికా ప్రకటనకు సమాధానమిస్తూ హోటళ్ళ యజమానుల సంఘం, నూనెలు, పప్పులు మిర్చి, చింతపండుల ధరలు తగ్గుముఖం పట్టాయన్న మండలి ప్రకటన నిజం కాదని ఒక ప్రకటనలో తెలియజేసింది.

అయితే, పంచదారల ధరలు నీళ్ళసులలో మార్పులవల్ల తగ్గుముఖం పట్టాయి గాని, ప్రస్తుతం పెరగడం మొదలుపెట్టాయని హోటలు యజమానులు వాదిస్తున్నారు. కందిపప్పు ధర 100 కిలో బస్తా 410 రూపాయలు అమ్ముతున్నదని. బియ్యం ధర క్వింటాలుకు 800 రూపాయల వరకు పెరిగిపోవడకాశాలున్నాయని సంఘం పేర్కొన్నది. ఇదే విధంగా కిలో వంకాయలు ధర రెండు రూపాయలని. కిలో టొమేటాల ధర రూ 3-60, రూ 4/- మధ్య తిరుగుతున్నదని సంఘం పేర్కొన్నది. హోటళ్ళలోని తినుబండారాలధరలు పోల్చి, యజమానులను ధరలు తగ్గించమని అడిగే కంటె, విశాఖ వినిమయదారుల సంఘమే ఒక కాఫీహోటలు స్థాపించి నడిపితే బాధక బాధకాలు అర్థమౌతాయని హోటలు యజమానులు తెలియజేశారు

ఈఎరిద్దితులలో ప్రభుత్వయంత్రాంగం ప్రజలకు రక్షణగా పోరాడుతున్న వినిమయదారుల మండలికి, అటు తమ రక్షణకు సంపాలుపడుతున్న హోటలు యజమానులకు మధ్య సయోధ్య కుదురుస్తుందా? లేక ఏదో ప్రక్కకు మొగ్గుతుందా? అనే విషయం వేచిచూడాలి.

—టి. ఎస్.

విశాఖ డైరీ

అపోలో తరువాత ఏమిటి?

ఈ మహా పోటీలో నూతన విజయాలు సాధనకు మానవులు ముందుకు ఉరకులున్నారు. పలుమార్లు చంద్రలోకానికి యాత్రలు చేసిన మానవులు ఇప్పుడు చంద్రమండలాన్ని దాటి పోవడానికి తయారౌతున్నారు. భూ పరిభ్రమణాన్ని ఒక్క క్షణం ఆగిలిగినట్లయితే గ్రహాల పరిణామాన్ని గురించి, భూగోళం నూర వ్యవస్థపుట్టుక గురించి మానవులు బాగా అర్థం చేసుకోగలరు.

కాని అది సాధ్యంకాదు. కనుకనే భూగోళం నుంచి పైకి వెళ్ళి దాన్ని పరిశీలించ దలచుకొన్నారు.

ఇందుకోసమే పన్నెండుమంది అమెరికన్ వ్యోమగాములు. ఆరు చంద్రలోక యాత్రలలో 90 గంటల సేపు చంద్రధూళిలోపలి గడిపి పలు ప్రయోగాలు జరిపి వచ్చారు మరి తొమ్మిదుగురు వ్యోమగాములు మూడు సార్లు వెళ్ళి స్కైలాబ్‌లో మొత్తం 172 రోజులపాటు భూ ప్రదక్షిణలు చేసివచ్చారు

అపోలో, స్కైలాబ్ కార్యక్రమాలు పూర్తయినాయి. ఇకముందు అమెరికా తలపెట్టిన ప్రధాన వ్యోమ పరిశోధన కార్యక్రమాలేమిటి?

భవిష్యత్తులో పారా వ్యవస్థ పరిశోధన అమెరికా ముఖ్య కార్యక్రమం. ఈ పని భూగోళ సమీప అంతరిక్ష పరిశోధనతో ప్రారంభమౌతుంది 1976 లో ముఖ్య కార్యక్రమం అమెరికన్ అపోలో వ్యోమనౌక సోయుజ్ రోదసీ నౌక లంకెపడుకొని ఉమ్మడి ప్రదక్షిణలు జరపడం. తరువాత 1979వరకు చెప్పుకోదగ్గ పెద్దకార్యక్రమాలేవీ ఉండవు. ఆ సంవత్సరంలో అంతరిక్షపు రాకపోకల వాహనం (స్పేస్‌షటిల్) ప్రయోగించడంతో తిరిగి అమెరికా మానవ వ్యోమయాన కార్యక్రమం ప్రారంభమౌతుంది. మామూలు వ్యోమనౌకలు ఒకసారి అంతరిక్షయానం చేసినతరువాత అవి పనికిరావు. ఈ వ్యోమవటిల్—మామూలు విమానంలాగా అంతరిక్ష ప్రయాణాలకు మళ్ళీ మళ్ళీ ఉపయోగపడుతుంది. వ్యోమగాములు దీనిలో అంతరిక్షంలోనికి వెళ్ళి కమ్యూనికేషన్, వాతావరణ ఉపగ్రహాల వంటి వాటిని మరమ్మ

ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం

లోకసభలో వాయిదా తీర్మానంపై చర్చలో జోక్యంచేసుకుంటూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 19— దేశంలో ఆహార పరిస్థితి మెరుగుపడుతున్నదని ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పడుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నేడు లోకసభలో చెప్పారు.

కడచిన మూడు సంవత్సరాలుగా వరుసగా దుర్భిక్షం. వరదలు సంభవించిన కొన్ని ప్రాంతాలలో ప్రజలు బాధలు పడుతున్నమాట నిజమేనని మంత్రి అంగీకరించారు. అయితే సమస్యను సరైన దృక్కోణంలో చూడాలని, మామూలు పరిస్థితులు వున్న సంవత్సరాలలో కూడా అధిక సంఖ్యాక ప్రజలు పౌష్టికాహారం లేమివల్ల బాధపడుతున్నారని శ్రీ జగ్‌జీవన్‌రాం తెలియజేశారు.

దేశంలోని తూర్పు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాలలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితులపై శ్రీ సమర్ గుహ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై ఐదున్నర గంటల పాటు జరిగిన చర్చ సందర్భంగా శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రసంగించారు.

చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు పెట్టబోతున్న ఆకలి మరణాలు సంభవిస్తాయని ఆరోపించారు. పరిస్థితిని మెరుగుపరచేందుకు ప్రజలను ఆకలిబాధనుంచి తప్పించేందుకు ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడంలేదని వారు నిందించారు. ఆర్థిక సంఘం సిఫార్సులు సాకుగా చూపక రాష్ట్రాలకు ఉదారంగా సహాయం చేయాలని వారు కోరారు.

తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో తిరస్కరించింది.

రాబోయే వంటకాలంలో రైతులకు అవసరమైన సహాయాన్ని అంతటిని సమకూర్చడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ సమాధానంలో హామీయిచ్చారు.

విత్తనాలు, ఎరువుల సప్లయికి ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని. కేంద్రం తరఫున బడ్జెట్‌నుంచి 55 కోట్లను ఋణాల నిమిత్తం వివిధ రాష్ట్రాలకు యివ్వడం జరిగిందని, ఇంకా అవసరమైతే సహాయం సమకూర్చడానికి ప్రయత్నించగలమని మంత్రి హామీయిచ్చారు.

ఇటీవల కురిసిన వర్షాలవల్ల రాబోయే పంట బాగా వుండే అవకాశం వున్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ఆహారం సమస్య సున్నితమైనదని, దానిని రాజకీయ దృష్టితో చూడరాదని ప్రతిపక్షాలకు ఆయన విజ్ఞప్తిచేశారు. ఆకలి మరణాల సంఘటనలను ప్రతిపక్షాలు అతిగా చూపుతూ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన నిందించారు.

ఆకలి మరణాలు సంభవిస్తున్నాయనడం వాస్తవం నిరాధారమైనవని, వదిలిపోయిన వాడుగా చెప్పబడినవారు ఆ తర్వాత బ్రతికి వున్నట్టు తేలడం. లేదా అంతకు మూడు నాలుగేళ్ల క్రితమే మరణించి వుండడమో జరిగిందని శ్రీ జగ్‌జీవన్‌రాం చెప్పారు.

తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ సమర్ గుహ సమాధానం చెబుతూ. ఆకలి మరణాల గురించి తాము చేసిన ఆరోపణలపై విచారణకు జాతీయ సంఘాన్ని నియమించవచ్చునని శ్రీజగ్‌జీవన్‌రాం సవాలు చేశారు. తమ నియోజక వర్గంలోనే 700 మందికి పైగా ఆకలి బాధతో మరణించారని ఆయన చెప్పారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం: నాకు సవాలు చేసే అలవాటు లేదు నేను మరొకరి సవాలును స్వీకరింపను.

ఇండియాకు ఇరాన్, ఇరాక్‌ల సహాయం

పెద్దఎత్తున పెట్రోల్ కొనుగోలుకు

వాషింగ్టన్, నవంబరు 19— పెట్రోల్ కొనుగోలుకు ఇండియాకు 40 కోట్ల డాలర్ల సహాయం చేయడానికి ఇరాన్ అంగీకరించింది. ఈ మొత్తంలో 20 కోటు ఉచితంగా ఇస్తున్నది.

అభివృద్ధిచెందుతున్న దేశాలకు పెట్రోల్ ఎగుమతి దేశాల సహాయ కార్యక్రమంకింద ఈ సదుపాయం లభిస్తున్నది

20 00.000 టన్నుల క్రూడ్ ఆయిల్ కొనుగోలుకు ఇండియాకు ఇరాన్ సహాయం లభించింది. దీనిలో సగం ఉచితంగా యిస్తారు.

జనవరి 19న జబల్పూరు లోకసభ సీటుకు ఉపఎన్నిక

భోపాల్, నవంబర్ 20— త్రిందటి అగస్టులో సేఠ్ గోవిందదాసు మృతి కారణంగా ఖాళీఅయిన జబల్పూరు లోకసభ స్థానానికి ఉపఎన్నిక వచ్చే జనవరి 19 వ తేదీన జరుగుతుంది.

గోవిందపూరు, పాయ్‌మూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా డిసెంబర్ 29, జనవరి 19, తేదీలలో ఉపఎన్నికలు జరుగుతాయి.

ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్ష నాయకులచర్చలు

శ్రీ జయప్రకాశ్‌చే ఢిల్లీలో సమావేశంఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 19— శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ నెల 24, 25 తేదీలలో ఏర్పాటుచేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశంలో, ఎన్నికల సంస్కరణల గురించి ప్రధానంగా చర్చ జరుగుతుంది.

ఎన్నికల వ్యవస్థలో చేయదగిన మార్పులను సూచించేందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌చే గత జులైలో ఏర్పాటుచేసిన సంఘం సమర్పించిన తాత్కాలిక నివేదిక ఆధారంగా ఈ చర్చలు జరుగుతాయి.

ఈ సంఘానికి ప్రజాభిప్రాయ సేకరణ భారతీయ సంస్థ డైరెక్టరు శ్రీ బి.పి.డబ్ల్యు. డికోస్టా అధ్యక్షుడు. సంఘం తన తాత్కాలిక నివేదికను సమావేశానికి సమర్పిస్తుంది.

శ్రీ జయప్రకాశ్ రేపు మధ్యాహ్నం ఇక్కడకు వచ్చి ఎనిమిది రోజులపాటు వుంటారని. ఆ కాలంలో వివిధ రాజకీయ ఎజెండా నాయకులతో చర్చలు జరుపుతారని రాజకీయ నాయకుల సమావేశం, విద్యార్థి నాయకుల సమావేశంలో 23, 24 తేదీలలో ప్రసంగిస్తారని ఆయన ప్రతినిధి ఒకరు చెప్పారు.

విద్యార్థి నాయకుల సమావేశంలో బీహార్ ఛాత్ర సంఘర్ష సమితుల ప్రతినిధులు, గుజరాత్ యువక్ సంఘర్ష నిర్మాణ సమితి ప్రతినిధులు పాల్గొంటారు

అవినీతి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం అనుమానాలకు నిర్మూలనకు ప్రభుత్వ విధానాలలో విప్లవాత్మకమైన మార్పులు చేపడానికి చేపట్టదగు ఎత్తుగడలను రూపొందించడమే ఈ రెండు సమావేశాల లక్ష్యం

ఈ రెండు సమావేశాల లక్ష్యాలను శ్రీ జయప్రకాశ్ ఈ విధంగా నిర్దేశిస్తున్నారు (1) ఇతర రాష్ట్రాలలోని బీహార్ ఉద్యమ పద్ధతులను అవలంబించడానికి పద్ధతులు రూపొందించడమే (2) ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని మార్చడానికి చేపట్టదగు కార్యక్రమం ఏమిటి (3) దేశంలో ప్రజల అసంతృప్తిని నిర్మాణాత్మక, శాంతియుత మార్గాలలో ఏవిధంగా మళ్లించాలి.

శ్రీ జయప్రకాశ్‌తో రామారావు చర్చలుజరిపే సూచన

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు శ్రీ రామారావు నిర్వాహకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను ఈ నెల 21 వ తేదీన ఇక్కడ కలుసుకుని బీహార్ ఉద్యమం గురించి చర్చించే అవకాశం వున్నది

శ్రీ రామారావు 26 వ్రాంతి లో ఢిల్లీ వస్తారనీ ప్రధానితో కలుసుకోగలరని ఆయన సన్నిహిత మిత్రులు చెప్పారు

40 లక్షల గుప్త ధనం పట్టివేత

త్రిచూరు, నవంబర్ 19— ఒక ప్రయివేటు బ్యాంకిపైన, దాని ముగ్గురు డైరెక్టర్లపైన ఆదాయం పన్ను అధికారులు దాడులలో రెండు కోటుల రూపాయల, 40 లక్షల రూపాయలు గుప్తధనాన్ని సంబంధించిన పత్రాలు పట్టుబడ్డాయి.

"రష్యాలో రోదసీ ప్రయోగాలు" అనే ప్రదర్శనకు బెంగుళూరులో గవర్నరు శ్రీ సుఖాడియా ప్రారంభోత్సవం జరుపుతున్నప్పటి చిత్రం. భారత రోదసీ పరిశోధన సంస్థ చైర్మన్ శ్రీ సతీష్ ధావన్, రష్యన్ కాన్సుల్ జనరల్ ఇర్ట్‌చెంకోను కూడా ఫొటోలో చూడవచ్చు

బీహార్ సమస్యపై ప్రధానితో శ్రీ జె. పి. చర్చలకు ప్రాతిపదిక

తొమ్మిది అంశాల పథకం కావాలని ఢిల్లీలో సర్వోదయ నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 20— ప్రధాని ఇందిరా గాంధీతో, తన సంప్రతింపులకు ప్రాతిపదిక తొమ్మిది అంశాల పథకమని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ పేర్కొన్నారు.

అయితే ఈ తొమ్మిది అంశాలలో "కాలం చెల్లిన సమస్యలను" తొలగించవచ్చునని అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడకు వచ్చినప్పుడు శ్రీ మధులిమాయే, శ్రీ మధుదండావతె మున్నగు పెక్కుమంది పార్లమెంటు సభ్యులు ఆయనకు స్వాగతం తెలిపారు.

తాను ప్రధానితో చర్చలు జరిపిన తరువాత బీహార్‌లో జరిగిన సంఘటన దృష్ట్యా సంప్రతింపులకు "కవాటాలను" మూసివేయడం సమంజసమేనని ఎవరైనా అనగలరని అన్నారు. తన మరణం ప్రాతిపదికపైనే సంప్రతింపులు జరగాలని కోరడం అసమంజసమని అనజాలమని అన్నారు.

'అయితే నేను సంప్రతింపులకు" కవాటాలను మూసివేయడంలేదు. కాలం చెల్లిన అంశాలుమినహా తొమ్మిది అంశాలపథకాన్ని మాత్రమే నేను కోరుతున్నాను" అనిఅన్నారు.

తాను రాజీ పథకాన్ని ఆమోదింపగల నని ధోరణి ఉభయుల హితాన్ని కోరే మిత్రులు గమనించాలని. "చిలిపి రాజీ పథకాలను" కూడా తాను ఆమోదించనని అన్నారు.

తొమ్మిది అంశాలను పాత కాంగ్రెసు నాయకులు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా. మాజీ విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌లు రూపొందించారు

కడచిన నాల్గవ తేదీన జరిగిన సంఘటనను (తనకు గాయాలు) తనకు పట్టనిట్టు ప్రధాని వంగబెంచారని, అది అంతా యాదృచ్ఛికంగా జరిగినట్టు, దానికి ఎ ప్రాధాన్యం లేనట్టు చూస్తున్నారని శ్రీ నారాయణ్ ఆరోపించారు

తెలుగు మహాసభలకు ప్రతినిధులు

రాష్ట్రంలోని సాహిత్య, సాంస్కృతికసంస్థలను విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 20 — వచ్చే సంవత్సరం ఏప్రిల్ 12 నుంచి వారం రోజులపాటు ఇక్కడ ప్రపంచ తెలుగు మహాసభలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరపనున్నది

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ సాహిత్య, సాంస్కృతిక సంస్థలనుంచి ప్రతినిధులను మహాసభల నిర్వాహకులు - ఆహ్వానించనున్నారు. 1975 జనవరి ఒకటి వాటికి కనీసం రెండేళ్లనుంచి పనిచేస్తున్నఇలాంటి సంస్థల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తారు. అయితే ఇటువంటి సంస్థల తాజా జాబితా నిర్వాహకులవద్ద లేనందున, ఆయా సంస్థల వారు తమ క్రింది వివరాలు తెలియజేస్తూ, ప్రధాన కార్యదర్శి, ప్రపంచ తెలుగు మహాసభలు, మొదటి అంతస్తు, రవీంద్ర భారతి, హైదరాబాదు అన్న చిరునామాకు వ్రాయవలసిందిగా కోరుతున్నారు.

సంఘం పేరు, రిజిస్ట్రేషన్ తేదీ, సంవత్సరం, మొత్తం సభ్యుల సంఖ్య కార్యనిర్వాహకవర్గం జాబితా, నిబంధనావళి, తాజావార్షిక నివేదిక, మహాసభలలో పాల్గొనే ఉత్సాహం వున్నదీ లేనిదీ తెలియపరచాలి.

ఈ వివరాలను నవంబరు 30 వ తేదీలోగా నిర్వాహకులకు తెలియజేయాలని ప్రధాన కార్యదర్శి శ్రీ పి ఎస్. ఆర్. అప్పారావు కోరారు.

శ్రీ సుందర్‌సింగ్ భండారీకి గాయాలు

హైదరాబాద్‌పద్ద జీపు ప్రమాదంలో

హైదరాబాద్, నవంబరు 20— నగరం బోయిగూడలో జీపు బోల్తా పడిన కారణంగా జనసంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందర్‌సింగ్ భండారీ తలకు గాయాలు తగిలాయి

ఆయనను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు.

ఆసుపత్రి అధికారులు శ్రీ భండారికి ఖాళీగా వున్నప్పటికీ ప్రత్యేక గదిని ఏర్పాటు చేయలేదని శాసనమండలి సభ్యుడు శ్రీ వి. రామారావు ఫిర్యాదుచేశారు

అయితే గదులు ఖాళీలేవని ఖాళీగానే ప్రత్యేక గదిలోకి ఆయనను తరలించగలమని ఆసుపత్రి అధికారులు చెప్పారు

నాలుగు ఎకరాలలో గంజాయి చెట్లు

ఎల్లందు సమీపగ్రామంలో అధికారుల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, నవంబరు 20 — ఎల్లందు అయితా గుండ్లరేవు గ్రామంలో నాలుగు ఎకరాలలోపెంచిన గంజాయి మొక్కలను ఎక్సయిజు అధికారులు కనుగొన్నారు. దాని విలువ పదిలక్షల రూపాయలు.

ఎక్సయిజు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ సీతారామారావు సంబంధితశాఖతో కలసి నిన్న మధ్యాహ్నం అక్కడకువెళ్లి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్నారు.

రైల్వే ఉద్యోగులపై పగసాధింపు వైఖరి

రాజ్యసభలో ప్రతిపక్షాల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 19— రైల్వే సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై పగ సాధింపు చర్యలు నిలుపుచేసే నిమిత్తం ప్రభుత్వం తన నిర్ణయాన్ని అమలుజరపాలన్నది సి. పి. ఐ. నాయకుడు శ్రీ భూపేష్ గుప్త సూచనను నేడు రాజ్యసభలో ప్రతిపక్షాలు బలపరిచాయి

రైల్వే ఉద్యోగులపై 7018 కేసులు పెండింగ్‌లో వున్నాయని, కేసులు ఉపసంహరించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా వున్నప్పటికీ, రైల్వే అధికారులు అడ్డుకుంటున్నారని శ్రీ గుప్తా ఆరోపించారు

సర్వీస్ బ్రేక్‌అయిన 2.95 లక్షల మంది రైల్వే సిబ్బందికి ఇంకా క్షమాదానం చెయ్యాలని. తొలగించిన 5376 మందిని తిరిగి చేర్చుకోవాలని ఆయన అన్నారు.

కక్ష సాధింపే ధోరణిని ప్రభుత్వం విడనాడాలని శ్రీ ఎస్. జి. గోరే కోరారు.

పగ సాధింపు చర్యలు ఎదుర్కోమని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరపకపోవడంవల్ల శ్రీ రాజీరాయ్, శ్రీ ఓంప్రకాశ్ త్యాగి విచారం వ్యక్తం చేశారు

వంటగ్యాస్, కిరోసిన్ కొరత కృత్రిమ మేనా?

బెంగుళూరు, నవంబర్ 20— వంట గ్యాస్‌కుకాని, కిరోసిన్‌కుకాని ప్రస్తుతం ఏర్పడిన కొరత కృత్రిమమైనదా అన్న అనుమానం కలుగుతున్నది. కొంతకాలం క్రితం తాత్కాలికంగా కొరత ఏర్పడినప్పటికి ప్రస్తుతం వీటి సరఫరా పరిస్థితి మెరుగుపడినట్టు, కొరత పరిస్థితులు లేనట్టు ప్రభుత్వం, ఆయిల్ కంపెనీ అధికారుల ప్రకటనల ద్వారా విదితమవుతున్నది

కిరోసిన్‌కుకాని, ఇండేన్ గ్యాస్‌కుకాని, సప్లయి పరిస్థితి ఇటీవల క్రమంగా మెరుగుపడినదనుకున్నారు. కొరత లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దక్షిణ ప్రాంత మేనేజరు శ్రీ సి.వైఎం. రావు చెప్పారు

రాష్ట్రాలను సంప్రదించే కిరోసిన్ కోటాను ఎక్కడికక్కడ తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినందున కిరోసిన్ సరఫరా పరిస్థితి మెరుగుపడిందని శ్రీ రావు నిన్న రాత్రి ఇక్కడ విలేకరులకు తెలియచేశారు

కొన్ని రాష్ట్రాలు తమకోటాను తీసుకోనందున, కిరోసిన్ నిల్వపుండిపోయే అవకాశం వున్నదని, ప్రస్తుత పరిస్థితిలో కిరోసిన్ సరఫరాపై ఆంక్షలు విధించవలసిన అగత్యం లేదని శ్రీ రావు అన్నారు

గ్యాస్ పుష్కలంగా సరఫరా

రిఫైనరీలో గ్యాస్ సరఫరా పరిస్థితి బాగా మెరుగుపడినందున, గ్యాస్ నిలింపజ్జ వెంటనే అందజేయడంలో జాప్యం జరగనవసరం లేదని ఆయన చెప్పారు

వచ్చేమూడు మాసాలలో పడిపాదిరి కొత్తగా 30 వేల ఇండేన్ కనెక్షన్లు యివ్వడం జరుగుతుందని ఇందులో మూడు వేల మక్కా దెంగుళూరులోనే యివ్వడం జరుగుతుందని శ్రీ రావు చెప్పారు

శ్రీ గవాయ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 20— 1974 జనవరి నుంచి వంటగ్యాస్ సరఫరాలో యిబ్బంది ఏర్పడిందని, అయితే కాల్టెక్స్, షెల్ షెల్ లు ప్రయివేటు సరఫరా ఇటీవల మెరుగుపడినందున, మార్కెటింగ్ పద్ధతులను పునర్వ్యవస్థీకరించినందున, ప్రస్తుతం గ్యాస్ ఏ కొరత లేదు. పరిస్థితి పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. ఆర్. గవాయ్ నిన్న పార్లమెంటులో చెప్పారు.

పాత ఎరువులు పెరిగిన ధరలపై విక్రయం: రాజ్యసభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 20— ఎరువుల పాత నిల్వలను పెరిగిన ధరలకు విక్రయించడాన్ని అనుమతించడంలో ప్రభుత్వం ఉద్దేశమేమిటని ఉభయపక్షాలకు చెందిన సభ్యులు పలువురు నేడు రాజ్యసభలో ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఎరువుల ధరలను జనవరి నెల కాలం ప్రారంభం కానున్న తరుణంలో 50 నుంచి 95 శాతంవరకు పెంచడం జరిగింది.

జనసంఘ్ సభ్యుడు శ్రీ పి. త్యాగి, మరిముగ్గురు, ఎరువుల ఫ్యాక్టరీలలో నిల్వలు పేరుకున్నాయని పేర్కొంటూ ప్రతిపాదించిన సావధాన తీర్మానం సందర్భంలో ఈ విమర్శ జరిగింది.

కొన్ని న్యాయసంబంధమైన చిక్కుల కారణంగా విక్రయం ధరల వివరాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే వదలివేయడం జరిగిందని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. వి. షిండే చెప్పారు.

అయితే మంత్రి వాదన సభ్యులకు సంతృప్తి కలిగించలేదు. ఎరువుల తీర్పుతో కర్ణాటక ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్ కారణంగా అధికార పక్షం 50 లక్షల రూపాయలు ఆర్జించిందని సంస్థా కాంగ్రెసు సభ్యుడు శ్రీ వీరేంద్రపాటిల్ ఆరోపించడం కూడా జరిగింది.

శ్రీ షిండే సమాధానం చెబుతూ పాత ధరలకే పాత ఎరువులను విక్రయించేటట్లు రాష్ట్రాలు చూశాయని. అయితే కొన్ని రాష్ట్రాలలో ప్రయివేటు డీలర్లు కొన్నిచోటుకు వెళ్ళారని, కేసులు పెండింగ్‌లో వున్నాయని తెలియజేశారు.

ప్రధాన సమస్యకు సమాధానమిస్తూ ఫ్యాక్టరీలలో ఎరువులు నిల్వ పడివున్నాయనడం వాస్తవం కాదని శ్రీ షిండే చెప్పారు ఏజంట్లు, ఎంపిణీదారులవద్ద నిల్వలు కొంత మేరకు వుంటే వుండవచ్చునని ఆయన అన్నారు ఇందుకు కారణం పర్చాలు సకాలంలో లేకపోవడం ధరల పెరుగుదల, సరఫరా లభ్యం కాకపోవడం. కొన్ని రాష్ట్రాలలో ఎరువుల ఎంపిణీ పద్ధతి మార్చుచేయడం కారణాలని మంత్రి చెప్పారు

ఎంటలపై సాధ్యమైనంత ఎక్కువగా రైతులకు ఋణాలు కల్పించవలసిందిగా రిజర్వు బ్యాంకును ప్రభుత్వం కోరిందని శ్రీ షిండే అన్నారు. ఎరువుల కొనుగోలు నిమిత్తం పంపిణీ చేసేందుకు వివిధ రాష్ట్రాలకు కేంద్ర వ్యవసాయశాఖ 58 కోట్లు మంజూరు చేసిందని ఆయన తెలియచేశారు.

ఎరువులు మొత్తం మీద సరిపోయినంతగా లభ్యం కానందున. దిగుమతులపై నిషేధం సమసినా లేదని ఆయన స్పష్టం చేశారు

ఇండియాలో నిర్మించిన "బి. ఎన్. ఎస్. హిమగిరి" యాత్రనౌక జలప్రవేశ మహోత్సవాన్ని రక్షణమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నవంబర్ 23 వ తేదీన లాంచనంగా చేయనున్నారు. ఆ నౌక ఎత్తైన దృశ్యాన్ని ఫొటోలో చూడవచ్చు

హిందూమహాసముద్రంలో విన్యాసాలు

50 నౌకలు పాల్గొంటున్నట

లండన్, నవంబర్ 19— పాకిస్థాన్, ఇరాన్, టర్కీ, బ్రిటన్, అమెరికా నౌకాదళాల విన్యాసాలు నేడు హిందూ మహాసముద్రంలో ప్రారంభమయ్యాయి.

ఇంతటి పెద్ద విన్యాసాలు మునెన్నడూ ఈ ప్రాంతంలో జరగలేదు

మొత్తం 50 నౌకలు ఈ విన్యాసాలలో పాల్గొంటున్నాయి, రెండు అమెరికన్ అణు జలాంతర్గాములుకూడా వున్నాయి

సహకార సంస్థలలో పదవులపై ఆంక్షలు

తొలగించాలని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 20— రాష్ట్రంలోని సహకార సంస్థలలో పదవులకు రెండు సార్లకన్నా ఎక్కువ ఏ ఒక్కడు వుండకుండా చట్టంలో వున్న నిబంధనలను తొలగించాలని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి మోతుకుపల్లి నేడు ప్రభుత్వానికి సూచించారు

ఈ నిబంధనలవల్ల సహకార రంగంలో నిపుణత వర్ధనం ఒక్కగా కృషిచేసిన వారికి ఎక్కువ నిర్వహణ కొనసాగించడం సాధ్యంకాదని ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం ఆధ్వర్యాన జరుగుతున్న అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు సభకు శ్రీ నివర్తి అధ్యక్షత వహించారు ఈ సూచన చేశారు

సప్తాహం సందర్భంలో కళాశాల విద్యార్థులకు "జాతీయ ప్రజాస్వామ్యానికి సహకార రంగం అవశ్యకత" అన్న అంశంపై ఏర్పాటుచేసిన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ఎ పోచారెడ్డి బహుమతులు ప్రదానంచేశారు. మన ఆర్థిక వికాసంలో కూర్పులు వచ్చినప్పుడే, బలహీన వర్గాలవారికి, అట్టడుగున వున్నవారికి సహాయం జరుగుతుందని శ్రీ పరపారెడ్డి అన్నారు

రాష్ట్ర హోమ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. చిన్నారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వ్యవసాయ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి. మనుమోచనరెడ్డి (వ్యవసాయ సహకార రంగం ప్రాముఖ్యత గురించి) ప్రసంగించారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రారెడ్డి సత్కారం చేస్తారు

వెస్టిండీస్ జట్టు బెంగుళూరు రాక

రేపే ఇండియాతో మొదటి క్రికెట్ టెస్ట్ ప్రారంభం

బెంగుళూరు, నవంబరు 0— క్లైవ్ లాయిడ్ నాయకత్వాన వెస్టిండీస్ క్రికెట్ జట్టు నేటి ఉదయం హైదరాబాద్‌నుంచి ఇక్కడకు చేరింది ఈ నెల 22 వ తేదీ వెస్టిండీస్, ఇండియా జట్ల మధ్య మొదటి క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఇక్కడ ప్రారంభమవుతుంది

వెస్టిండీస్ జట్టుకు సమాధానంగా ఇండియా క్రికెట్ అభిమానులు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ అధికారులు వెస్ట్ సంబంధాలలో స్వాగతం చెప్పారు

మొదటి టెస్ట్ జట్టు పేర్లు రేపు టాయిం తరం ప్రకటించబడుతుందని వెస్టిండీస్ మేనేజరు సి ఎం. అలెగాండర్ చెప్పారు

హైదరాబాదులో రాత్రి జోస్‌పై విజయం సాధించిన తమ జట్టు ఎలా ఆడుతుందో మొదటి టెస్ట్ అడినప్పుడు అయన ఉద్ధాటించారు

పరేటు, ఇతర పరిస్థితులను పరిశీలించి ఎలా సిద్ధమవ్వాలో ప్రస్తుతం చెప్పలేమని అయన అన్నారు

వెస్టిండీస్ జట్టు ఇక్కడ విశ్రాంతి తీసుకుని రేపు ప్రాక్టీసుకు వెడతారు

ఇద్దరు వెస్టిండీస్ క్రికెటర్లకు గాయాలు

హైదరాబాదు, నవంబరు 20 — వెస్టిండీస్ క్రికెట్లు శ్రీ అల్విన్ కాలీ చరణ్, ఎల్. సైమన్, మాజీ ఇండియన్ కెప్టెన్ శ్రీ గోపీనాథ్, ఇంజినీర్ హెడ్జేస్‌లు నిన్నరాత్రి నగరంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడ్డారు

రిజ్వాను తప్పుకోవడంలో ఈ ప్రమాదం జరిగింది. కాలీచరణ్, హెడ్జేస్‌లకు గాయాలు బహుకిలిగా చేసిన అనంతరం వీరి ఉదయం తమ జట్టులోపాటు బెంగుళూరు వెళ్ళారు కృష్ణమూర్తి ఆసుపత్రిలో చేర్చారు.

విడాకులకు మరాడేళ్ళ గడువు

రద్దుకు లా కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, నవంబరు 19— విడాకులు కోరుతూ వివాహం జరిగిన ఒక సంవత్సరంలోపల దాఖలు చేయడం కుదరదు లా కమిషన్ సిఫారసు చేసింది

లా కమిషన్ నివేదికను నేడు లోకసభకు సమర్పించారు

వివాహం జరిగిన ఒక సంవత్సరంలోపల విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరించడానికి అవకాశమివ్వాలని లా కమిషన్ సూచించింది

వివాహం జరిగిన ఒక సంవత్సరంలోపల విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరించడానికి అవకాశమివ్వాలని లా కమిషన్ సూచించింది

ఆళ్లగడ్డలో 107 ఇళ్లు దగ్ధం: బాధితులకు తక్షణ సహాయానికై ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 20— ఇక్కడికి 75 మైళ్ళ దూరాన్నున్న ఆళ్లగడ్డ గ్రామంలో గత 15 వ తేదిన సంభవించిన అగ్ని ప్రమాదంలో పేద ప్రజలకు చెందిన సుమారు 107 గుడిసెలు దగ్ధమయ్యాయి.

ఈ అగ్ని ప్రమాదంలో 20 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్లు భావించబడుతుందని అందనా వేశారు

అగ్ని బాధితులకు విడివిడిగా గుడిసెకు 180 రూపాయల నగదు. వస్తుసామగ్రి సహాయం చేయాలని జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

ఫెడిరల్ మెడిసిన్ విభాగం అభివృద్ధికి కమిటీ

మెడికల్ మెడిసిన్ విభాగం అభివృద్ధికి వలసిన అరు లక్షం రూపాయల మేరకు నిధులను సమకూర్చడానికి ఈ క్రింది వారితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు: కమిటి చైర్మెన్ శ్రీ కె. వి. నరసప్పు. ఉపాధ్యక్షులు శ్రీ కె. ఇ. మాదన్న. కార్యదర్శి శ్రీ సుబ్బన్న. కోశాధికారి శ్రీ హరిచరణ్ దాస్.

కర్నూలు జనరల్ ఆసుపత్రిలో ఇప్పటికు వున్న ఫిజియోథెరపీ సాధన సంపత్తికి అదనంగా ఫిజియోథెరపీ ఎక్విపమెంటును సమకూర్చడానికై ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

భూమి తనఖా బ్యాంకి అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి

భూమి తనఖా బ్యాంకి అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ఇటీవల 30 రోజులపాటు సింగపూర్, మలేసియా, థాయిలాండ్, తైవాన్, హాంకాంగ్, బాంకాక్, శ్రీలంక దేశాలలో పర్యటించి అయా దేశాలలోని చిన్న రైతులకు కల్పిస్తున్న పరపతి సౌకర్యాలగురించి పరిశీలించి ఇక్కడికి వచ్చారు.

ఆయన స్థానిక పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను పర్యటించిన దేశాలలో చిన్నతరహా రైతుల అవసరాలనుపూర్తిగా తీర్చడం జరుగుతున్నదని వారిని పార్లమెంటులో సమానంగా చూడడం జరుగుతున్నదన్నారు. అక్కడి చిన్నతరహా రైతులు పొందుతున్న వివిధ సౌకర్యాల గురించి శ్రీ రెడ్డి వివరించారు.

ఇండియన్ ఫారమ్ ఎక్యూకేషన్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఈ పర్యటనలో భారత దేశానికి చెందిన 20 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో శ్రీ పి. తిమ్మారెడ్డి ఒకరు

శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 57 వ జన్మదినోత్సవం సందర్భంగా నిన్న ఇక్కడ జిల్లా కాంగ్రెసు ఆఫీసులో జరిగిన సమావేశానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ రామలింగయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీయుతులు మాదన్న, పాలాది రామయ్య, ఉన్నెపల్లి గిర్జయ్య, శ్రీమతి రామానుజమ్మ మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దుర్బల వర్గాలవారి అభ్యున్నతికై చేస్తున్న కృషి గురించి వివరించారు.

కపాడియాపాలెం హరిజనవాడ దుస్థితి

నెల్లూరు సభలో మంత్రి శ్రీ మునుస్వామి విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, నవంబరు 20— నెల్లూరు పట్టణంలో మధ్యలో వున్న హరిజన ప్రాంతంలో మంచినీటి బావులు విద్యుత్శక్తి సప్లయి సక్రమ పాళిత్యం వరిష్ఠితులు లేక భ్రష్టావడాన్ని రాష్ట్ర మత్స్యపరిశ్రమ రేవుల శాఖమంత్రి శ్రీ దామోదరం మునుస్వామి విమర్శించారు.

ఇక్కడ కపాడియాపాలెంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇందులో ప్రభుత్వ అలక్ష్యం ఉందని, అంతేగాక హరిజనులలో ఐకమత్యం, చొరవ లేకపోవడం కూడా కారణమని మంత్రి విమర్శించారు.

ఇక్కడ నుంచి మీరు ఎన్నుకున్న మునిసిపల్ కౌన్సిలర్లు, లెజిస్లేటర్లు మిమ్మల్ని అలక్ష్యంచేసి, మీ అవసరాలు మరచిపోయిన విషయం విజం కావచ్చు. అయితే, మీకు కూడా బాధ్యతవుంది. స్వంత చొరవతో, స్వయం సహాయంతో పనిజయ్యేటట్లు చూచుకోవాలి. మీరంతా సంఘటితపడి, మీకో పుండి, మీకు సేవచేసేవంటే వారినిమాత్రమే ఎన్నుకోవాలి. మీ క్షేమంకోసం సమైక్యంగా ఉండుకు సంబంధించిన అధికారులకు చెప్పాలి, ఆ విధంగాచేస్తే, కలెక్టరు, మునిసిపల్ హెల్త్ ఆఫీసరు మీ దగ్గరకు వస్తారు. మీ అవసరాలు తీరుస్తారని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యదర్శి, హెల్తు ఆఫీసర్, ఇంజనీరు, ఇతర సిబ్బంది ఎవరూ హాజరుకాకపోవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. రోడ్ల పరిస్థితి బాగుండకపోవడం, అనేకచోట్ల వీధిలైట్లు వెలగకపోవడం మంత్రి గమనించారు.

సీనియర్ హరిజన మహిళ శ్రీమతి మస్తానమ్మ సభకు అధ్యక్షత వహించారు.

కాలనీలో లోగడ 12 బావులు ఉండేవని, మునిసిపల్ సిబ్బంది వాటిని పూడ్చివేయించారని, అందువల్ల ఒక్క బావి కూడా లేదని కపాడియాపాలెం హరిజనులు మంత్రికి తెలియజేశారు. ఆ కాలనీలో నాలుగువేల కుటుంబాలు ఉన్నాయని వారు తెలియజేశారు. వీధిలైట్లులేనందున, పెట్రోమాక్సు లైట్ల సహాయంతో మంత్రి వీధులను పరిశీలించారు.

మంత్రి వెంట జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణరెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీ కలవకూరు వెంకటరెడ్డి, శ్రీమతి రేపాల దమయంతీదేవి, శ్రీ ఇ. వి. చిన్నయ్య ఉన్నారు.

మంత్రికి యువజన కాంగ్రెసు నాయకుని విజ్ఞప్తి

యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ పెట్టా చంద్రశేఖరరెడ్డి వరిషత్ అతిథి గృహంలో మంత్రి శ్రీ మునుస్వామిని కలుసుకుని, నెల్లూరుజిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షుడుగా రాష్ట్ర యూత్ కాంగ్రెసు తనను నామినేట్ చేసినదని, ఆ విధంగా తాను జిల్లా కాంగ్రెసు కమిటీలో ఎక్స్‌అఫిషియో సభ్యుడనని చెప్పాడు. కాని, ఇటీవల జరిగిన డి.సి.సి. సమావేశానికి తనను పిలవలేదని, యువజనకాంగ్రెసు ప్రతినిధిగా పురొకరిని ఎన్నుకున్నారని ఆయన ఫిర్యాదుచేశారు.

వి. ఆర్. కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ బి. ఆంజనేయులు, జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. చంద్రశేఖర రెడ్డి బోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని నెల్లూరుమండి తరలించడం గురించి, అర్థికంగా వెనుకబడినవారికి స్కాలర్‌షిప్పులు మంజూరుకాని విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

నెల్లూరులోని లా కాలేజిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని యూత్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామయ్య మంత్రికి మనవిచేశారు. ఈ విషయాలలో అవసరమైన చర్య తీసుకుంటామని మంత్రి వాగ్దానం చేశారు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

1. ఇద్దరు క్వాలిఫైడ్ నర్సులు అనగా మూడు సం॥లు జనరల్ నర్సింగ్ మరియు ఆరునెలలు మిడ్‌వైఫ్ ట్రైనింగ్ పొంది యుండవలెను. ఉండుటకు బోర్డింగ్, లాడ్జింగ్ ఉచితము. జీతము రు.300/-

2. ఇద్దరు రిజిస్టర్డ్ అయిన వి. ఎన్. సివిల్ మరియు మిలిటరీ ఆఫీసర్స్ కావలయును. జీతము రు. 250/-ఉండుటకు బోర్డింగ్ ఉచితము.

3. వంటలు చేయుటకు ఒక వంట మనిషి అవసరము. వారు ఇంగ్లీషు, వంటాదులు మరియు దక్షిణదేశ వంటలు పాకములు తెలిసినవారై యుండవలయును. జీతము 180/- రూపాయలు. ఉండుటకు బోర్డింగ్, లాడ్జింగ్ ఉచితంగా ఇవ్వబడును.

పైన తెలిపిన పనులు సాయంకాలం 6-00 గం॥లకు చేరితే యుండు అభిరాశిని, ఒక యజమానిని చూచవలెను. (లేక) కలవవలెను.

డాక్టర్ కె. యస్. సైని,
సంజాన్ హాస్పిటల్,
యం ఏ యం. యస్. (పంజాబ్)
శ్రీ రాజరాజేశ్వరి నిలయం,
పోస్టాఫీస్ రోడ్, పటమట,
విజయవాడ—3.

పెంకరు నోటీసు

కంకిపాడు పంచాయతీ సమితి
Ref: E5733/74 తే. 18-11-74

కంకిపాడు పంచాయతీ సమితికి పదిహేనురు మెంబరులు బట్టు యంత్రములకు సప్లయి చేయుటకు తే. 20-11-74 వ తేదీ సాయంత్రము 3-00 గంటలవరకు టెండరు వేసిన పెండ్లి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు కంకిపాడువారికి గాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని టెండరు వేయబడును. పెండ్లి ఆదేరోజు సాయంత్రం 4-00 గంటలకు పెండ్లి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు టెండరు అంగీకరించినచోగాని లేక తిరస్కరించబడుగాని పూర్తి హక్కు గలదు. అట్టి ఇచ్చిన రేటు పంచాయతీ వారు రోజులలోపు సమితి కార్యాలయము నకు సరఫరా చేయవలెను.

(సం) వి. వి. సుబ్బరాయుడు.
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, కంకిపాడు.

దక్షిణ కొరియా బాలనృత్య, గాన బృందం న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ అహ్మద్‌ను కలుసుకున్నప్పటి చిత్రం

'పేదల అభ్యున్నతి ప్రభుత్వ ధ్యేయం'

రాజమండ్రిలో మంత్రి శ్రీ బత్తిన ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 20— బలహీన వర్గాలు సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకార ఉద్యమం సహాయపడాలని మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మొన్న ఇక్కడ అన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా ఆయన స్థానిక సూపరీ బజార్‌లో మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పేదలకు సహాయం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.

రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడం ద్వారా సహకార బ్యాంకులు ఎంతో సేవ చేస్తున్నాయన్నారు.

క్షౌర వృత్తిదారులు, రజకులు, రిక్షా డ్రైవర్లు తదితర బలహీనవర్గాలకు ప్రభుత్వం కొంత కొట్ల రూపాయలు ఇచ్చిందని మంత్రి తెలిపారు.

సూపర్‌బజార్ వైస్ ప్రెసిడెంటు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. ఎస్. బి. వలవరిరావు మాట్లాడుతూ, గత నాలుగు నెలలలో సూపర్ బజార్ 36 లక్షల రూపాయల వ్యాపారం చేసిందని, 1975 మార్చి అఖరునాటికి కోటి రూపాయల వ్యాపారం చేయగలదని అన్నారు. సూపర్‌బజార్ వ్యాపారాభివృద్ధికి అయిదు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయించవలసిందిగా ఆయన మంత్రిని కోరారు.

శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, కె. అప్పారావు, శ్రీమతి పి. విమలాదేవి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

సిబ్బంది వేతనాలు పెంచవలసిందిగా శ్రీ ఎం. వనస్పతి మంత్రికి విజ్ఞప్తిచేశారు.

కోరుకొండలో నల్లమందు పట్టివేత

ఒకరు అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 20—ఇరవై తులాల నల్లమందు కలిగి వున్నందుకు కోరుకొండలో ఇటీవల గుడిమెట్ల వీరిరెడ్డి అనే వ్యక్తిని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సుబ్బారావు అరెస్టు చేశారు.

రాజమండ్రిలో శ్రీ మామిడి వెంకటరాజు మృతి

పట్టణ ప్రముఖులు, నగర పరిషత్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ మామిడి వెంకటరాజు తమ 81 వ ఏట ఇక్కడ చనిపోయారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీమతి నాళం సుశీలమ్మ కాలధర్మం

ఆంధ్ర మహిళా గానసభ వ్యవస్థాపకులు, ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి నాళం సుశీలమ్మ ఇక్కడ స్వగృహంలో కాలధర్మం చెందారు. ఆమె వయస్సు 87 సంవత్సరాలు. గొప్ప మిగ్రంథాలయం వ్యవస్థాపకులు శ్రీ నాళం కృష్ణరాయకవి శ్రీమతి సుశీలమ్మ భర్త. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తెలు వున్నారు.

విద్యుచ్ఛక్తి అక్రమ వినియోగం

విజయనగరంలో మూడు కేసులు పట్టివేత

విజయనగరం, నవంబరు 20 — రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖకు చెందిన ఇంజనీర్లు మొన్న ఇక్కడ ఒక ఆయిల్ మిల్లు, ఆటోమొబైల్ వర్క్‌షాపుపై దాడిచేసి, అక్రమంగా విద్యుచ్ఛక్తి వినియోగిస్తుండగా పట్టుకున్నారు.

ఆయిల్ మిల్లుకు 27,900 రూపాయలు, ఆటోమొబైల్ వర్క్‌షాపుకు 11,300 రూపాయలు పెనాల్టీ చేసి, విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

విద్యుచ్ఛక్తి శాఖ విజిలెన్స్ విభాగం అధికారులు ఇక్కడి స్టేషన్ రోడ్‌లోగల పురోక ఆయిల్ మిల్లుపై దాడిచేసి విద్యుచ్ఛక్తి అక్రమంగా వినియోగిస్తుండగా పట్టుకున్నారు. మిల్లుకు 1.28 లక్షల రూపాయలు పెనాల్టీని విధించారు.

విశాఖపట్నంలో ప్రణాళికా వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 20— కడచిన నాలుగు పంచవర్ష ప్రణాళికల కాలంలో ప్రణాళికా సభలు అమలు ద్వారా దేశంలో సాధించిన ప్రగతి ఫలితాలు అద్భుతమైనవన్న అభిప్రాయం ప్రజలలో ఏర్పడిందని బుధవ ప్రణాళికా కాలం ప్రారంభంలోనే అది సరికొత్త మలుపుతిరిగే అవకాశంవున్నదని ప్రణాళికా వారోత్సవాల సందర్భంగా మొన్న ఇక్కడ జరిగిన సభలో ప్రసంగించిన వక్తలు పేర్కొన్నారు.

బుధవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వివిధ అభివృద్ధి పథకాలు అమలుపర్చడంలో ఎదురయ్యే బాధ్యత పరిస్థితులను, ఇబ్బందులను తట్టుకొని వాటిని అధిగమించడానికి ప్రజలు సన్నద్ధం కావాలనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సమాచార శాఖ, జిల్లా పరిషత్తు ఆధ్వర్యాన మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఆ సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ సాగి నీలాచలరాజు అధ్యక్షత వహించారు

సభలో శాసనసభ్యుడు శ్రీ బి. సత్యనారాయణ, విశాఖజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తిరాజు, తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. క్షేత్ర ప్రచారశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, శ్రీ వరిగి వసంతకుమార్, శ్రీ జి. అచ్యుతరామరాజు, శ్రీ జి. వి. నంజీవి మాట్లాడారు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ ఎం. పెద్దిరాజు వందన సమర్పణ చేశారు.

అనంతరం ఫిలిమ్ ప్రదర్శనం జరిగింది.

ధవళేశ్వరం బరాజ్ నిర్మాణం పూర్తికి సత్వర చర్యలు

ప్రభుత్వానికి తూర్పుగోదావరి కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 20— భారత కమ్యూనిస్టు పార్టీ తూర్పుగోదావరి జిల్లా శాఖ 11వ మహాసభలు ఇటీవల మూడు రోజులు మండపేటలో శ్రీయుతులు మొగిలి సూర్యారావు, వానపల్లి వీరాస్వామి మేడిశెట్టి సత్తిరాజుల అధ్యక్షతనజరిగాయి

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు ప్రముఖులు శ్రీ పి. వి. కృష్ణారావు ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితుల గురించి వివరించారు.

పార్టీ జిల్లా సమితి కార్యదర్శి గతమహాసభనుంచి ఇంతవరకు జరిగిన కృషిని భవిష్యత్తు కార్యక్రమాన్ని వివరిస్తూ ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

వివిధ తాలూకాలకు చెందిన సుమారు 30 మంది ప్రతినిధులు మహాసభలలో పాల్గొన్నారు. సభలో జిల్లా సమితికి 51 మంది సభ్యులతోకూడిన కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ జిల్లా సమితి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. శ్రీ అల్లూరి వెంకట్రామరాజు సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీ పాలదర్ల వసన రాదున్న వి. వెంకట్రావు వెంకట నరసయ్య ప్రభృతులు సభ్యులుగా ఎన్నికయ్యారు. 10 వ తేదీన ఉరేంపు అనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ ప్రభాకరచౌదరి మాట్లాడారు

మహాసభలో శ్రీ పద్దకూరి చంద్రశేఖరరావు ప్రభృతుల మృతికి గాఢ సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానాలు ఆమోదించారు.

ధవళేశ్వరం బరాజ్ నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేయాలని కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. ఇంకా పరికొన్ని ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు.

శ్రీకాకుళవాణి

శుక్రవారం, నవంబర్ 22
విజయవాడ

ఉ॥ 7-15 గాంధీమార్గం, 7-25 సుప్రభాత సంగీత్. మ॥ 11-45 కుటీర పరిశ్రమలు ప్రసంగం: ఎస్. వెంకారెడ్డి, 1.05 సుగ్రహ్యాణ్యం: వేణువు, 1 20 చిత్రతరంగిణి. సా॥ 6-30 పద్యపఠనం, 7-15 తేనె పరిశ్రమ: సంభాషణ, 7-45 యువవాణి, 8-15 పుస్తకేదిక, 8-30 లలితసంగీతం. 9-15 స్పాట్‌లైట్. 9-30 దక్షిణ ప్రాంత సంగీత కచేరి.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6-40 సూక్తిముక్తావళి: మహమ్మద్ జైనులాబిదిన్, 7-25 శ్రీరంగం గోపాలరత్నం, 7-45 చిత్రసీమ, 8-20 ఎస్. నిహాల్. ఎల్. ఎస్. శాస్త్రి: వయోలిన్. మ॥ 1-30 తరుణీమండలి, సా॥ 7-45 చిత్రసీమ 8-30 ఎస్. ఎస్. రంగారావ్యులు. 9-15 లయవిన్యాసం.

హైదరాబాద్ - బి

ఉ॥ 7-05 డి. ఉమామహేశ్వర్ 7-30 చిత్రసీమ, 7-50 రేడియో కళాశాల, 8-10 మిర్రా మక్‌కూడ్‌బేగ్. 8-25 పిల్మిగానే. 9-00 కల్యాణీరాయ్: సితార్, అలీఅహ్మద్ హుస్సేన్ మహనాయ్, అమీర్ హుస్సేన్ ఖాన్: తబ్లా, మూరవరావ్ అయ్యంగార్ పఖవాజ్ మ॥ 2-30 ఫుట్‌బాల్, సా॥ 5-30 ఎస్. మాలతి ఎస్. చిత్ర. 7-05 లలితసంగీతం: బి. వాసుదేవ్. 7-20 కల్పవల్లి. 8-30 పార్లమెంటులో నేడు.

మద్రాస్ — ఎ

ఉ॥ 7-45 చిత్రగానం, 8-00 ఎం. బాలమురళీకృష్ణ: వయోలా, పాల్ఘాట్ కె కుంజుమణి: మృదంగం. మ॥ 1-30 ఎం. కె. స్వామినాథంపిళ్లై: నాదస్వరం, 2-30 వి ఎస్. కామారావు: గాత్రం. సా॥ 8-15 ఎస్. వరలక్ష్మి. ఎం. అనందభట్లి. టి. వి. రత్నం, ఎం. బాలసరస్వతి. 9-30 తంజావూరు ఎం. వేణుగోపాల్: క్లారినెట్. 10-30 చిత్రగానం.

మద్రాస్ — బి

సా॥ 4-30 పాశ్చాత్య సంగీతం, 5-00 క్రీడాభిరామం, 6-30 యువవాణి. 9-15 స్పాట్‌లైట్. 9-30 స్త్రీయకవిత: ఎల్లోరా, 10-00 పాశ్చాత్య సంగీతం.

గంగలకుదేటు, చిందోలి మునిసిపల్ కౌన్సిల్స్‌కు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టి పూర్తి మెజారిటీని సంపాదించినట్టు వెంగళరావు వార్త.

పల్లెలు-బస్తీలు

గోకినేపల్లి

ఖమ్మం జిల్లా గోకినేపల్లి యువజన సంఘం సభ్యులు శ్రమదానంతో హరిజనవాడలో నిర్మించుకొన్న సొంత గృహానికి ప్రారంభోత్సవం జరుపుకొన్నారు. యువజన సంఘం అధ్యక్షులుగా శ్రీ రావెళ్ళ మాధవరావు. కార్యదర్శిగా శ్రీ జి. రాములు. సహాయకార్యదర్శిగా శ్రీ జి. గురవయ్య ఎన్నికయారు. బహిరంగసభకు హర్కిష్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ రావెళ్ళ సత్యనారాయణ అధ్యక్షతవహించారు. శ్రీయుతులు రావెళ్ళ వెంకట్రామారావు, పయ్యావుల లక్ష్మయ్య, వి. అరుణ, జి. వెంకయ్య, ఎం. విశ్వనాథం, జి. రాములు మాట్లాడారు.

పాలకొల్లు

పాలకొల్లు, నవంబరు 20— పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ నెక్కంటి సుబ్బారావు, కొత్తపల్లి జగన్నాథంలో వర్ధంతి సంస్కరణ వివాహం 15వ తేదీన ఇక్కడ జరిగినది.

వివాహ కార్యక్రమానికి శాసనసభ్యులు శ్రీ పంకా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అప్తులూరి సర్వేశ్వరరావు ఆచార్యత్వం వహించారు. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పంట అప్పారావు, "విశాలాంధ్ర" సీనియర్ సబ్ ఎడిటర్ శ్రీ పరకాల పట్టాభి రామారావు జిల్లా పార్టీ ప్రముఖులు. స్థానిక పెద్దలు వధూవరులకు తమ శుభాకాంక్షలు అందజేశారు.

23 న ఒంగోలు జిల్లా లెజిస్లేటర్ల, సమితి అధ్యక్షుల సమావేశం

మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు 20— ప్రకాశం జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తగిన పరిష్కార మార్గాన్ని రూపొందించడానికి ఒంగోలులో వచ్చే 23 వ తేదీన లెజిస్లేటర్ల, సమితి అధ్యక్షుల, అధికారుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ విజయరంగారెడ్డి మొన్న విజయవాడలో ప్రకటించారు.

ఒంగోలు సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితిని గురించి చెబుతూ, ద్రవ్యోల్బణ ధోరణులవల్ల నిర్వహణ ఖర్చులు కూడా పెరిగిపోయాయని. అందువల్ల ఎటువంటి అదనపు మెత్తాలను మంజూరు చేయడం కష్టమౌతుందని చెప్పారు.

అందువల్ల కేటాయించిన నిధులను జాగ్రత్తగా తెలివితేటలతో ఖర్చు చేయాలని ఆయన అన్నారు. ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వం వంకజూచే సమితి సభ్యులలోని ధోరణివల్ల ఆయన విచారం వ్యక్తంచేశారు. ఒక శాసన సభ్యుడు మంచినీటి బావిపై గిలక పెడిపోయి సంవత్సరాలు అయ్యింది, దానిని బాగుచేయించడంలో తోడ్పడమని మంత్రికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.

సంచాయతీరాజ్ ప్రధాన లక్ష్యం, పని, బాధ్యతలను విభజించడమని, అంతేగాని, మంత్రులకు వినతిపత్రాలు సమర్పించడం కాదని శ్రీ రంగారెడ్డి అన్నారు.

సభకు మాజీ మంత్రి శ్రీ చెంచురామనాయుడు అధ్యక్షత వహించారు.

తొలుత సమితి అధ్యక్షుడు శ్రీ పోతుల చెంచయ్య మంత్రికి స్వాగతం చెబుతూ స్వంతభవనం నిర్మించుకోవడానికి మరుమల నుంచి మాదనూరు కొత్తా రోడ్డు మరమ్మతులు, సమితి ప్రాంతంలోని 23 గ్రామాల విద్యుదీకరణకు రోడ్డుధారాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యులు శ్రీ ఆలేటి కోటయ్య, శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి, శ్రీ వెంకయ్య, మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ రాపలింగారెడ్డి సభలో ప్రసంగించారు.

జిల్లా వంచన్ చైర్మన్ శ్రీ డి. వి. మణారెడ్డి. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ జె. శర్మ, శాసనసభ్యుడు శ్రీ నారాయణస్వామి ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

అద్దంకి రావుపేట సమితిలో 300 గొట్టపు బావుల త్రవ్వకానికి ఏర్పాటు

ఒంగోలు, నవంబర్ 20— రాష్ట్రకేంద్ర భూమి తనఖా బ్యాంకి పర్సన్-ఇన్-చార్జి డైరెక్టరు శ్రీ ఖాసిం ఖాన్ ఇటీవల అద్దంకి రావుపేట ఆఫీసులో ఖమ్మం కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, డి. ఆర్. వా. శ్రీ అగ్నిహోత్రి అద్దంకి రావుపేట సమితి అధ్యక్షుడు శ్రీ కె. వి. రామారావులో సమితి ప్రాంతంలో 300 గొట్టపు బావుల త్రవ్వకానికై అగ్రికల్చర్ రిహైబిలిటేషన్ సహకార భూమి తనఖా బ్యాంకి ద్వారా పరపతి సౌకర్యాలు కల్పించే విషయంగురించిచర్చలుజరిపారు

అద్దంకి రావుపేట సమితి ప్రాంతంలో క్లస్టర్ టోర్ వెల్స్కీమ్ అమలుకావలసున్న కారణాన సమితి ప్రాంతంలోని భూముల పటాలను పెంచాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకిని చారు కోరారు.

శిశు ఆరోగ్య శిబిరం

ఖమ్మం, నవంబరు 20— ఖమ్మం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 17 న ఎదులాయపాలెం సమితికి చెందిన తెట్టెల పాడు గ్రామంలో తృతీయ శిశు ఆరోగ్య శిబిరం కొనసాగింది.

ఈ శిబిరంలోని 12 మంది డాక్టర్లు (లయన్స్ సంస్థకు చెందినవారు) 200 మంది పిల్లలకు పోలియోకు టీకా వేసినట్లుగా చికిత్స చేశారు. రోగులకు నాలుగు వేల రూపాయలు విలువచేసే ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఖమ్మం కలెక్టరు శ్రీ వి. వి. ఆర్. కె. ప్రసాద్ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ ఆర్. భువనసుందరి రెడ్డి శ్రీ కె. వై. ఎల్. నరసింహ (ప్రిన్సిపాల్), శాసనసభ్యుడు శ్రీ కె. కాంతయ్య, తిరుమలాయపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ బి. రామయ్య శిబిరాన్ని సందర్శించి అక్కడి కార్యకలాపాలను పరిశీలించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు చేస్తున్న కృషిని వారు ప్రస్తుతించారు.

శిబిరంపై లయన్స్‌క్లబ్ అధ్యక్షి కార్యదర్శులు శ్రీయుతులు ఎం. వెంకటరెడ్డి వి. రామచంద్రరావు వారికి స్వాగతంచెప్పి శిబిరంలోని వివిధ భాగాలను చూసి అక్కడి కార్యకలాపాల గురించి వివరించారు.

పాపటపల్లి ప్రైమరీ స్కూలులో ఆరవ తరగతి ప్రారంభం

తిరుమలాయపాలెం సమితికి చెందిన పాపటపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూలులో కొత్తగా ఆరవ తరగతి ప్రారంభించారు. శాసనసభ్యులు శ్రీ రజబ్‌అలీ స్కూలులోని ఆరవ తరగతికి గల 163 ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ ఇండి రామయ్య అధ్యక్షత వహించారు.

రేపల్లె సమితిలో దాళ్వాకు విత్తనాల కొరత

ప్రెసిడెంట్ శ్రీ మైనేనివివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, నవంబర్ 20— రేపల్లె పంచాయతీ సమితి ప్రాంతంలో 50 వేల ఎకరాల విస్తీర్ణంలో దాళ్వా పంటకు నీటిని సరఫరా చేయడానికి నిర్ణయం జరిగినా, ఇందుకు అవసరమయే విత్తనాలలో 20 శాతం మాత్రమే ఇప్పటివరకు రైతులకు పంపిణీ చేయడం జరిగినదని వచ్చే నెల 1వ తేదీలోగా మిగిలిన 80 శాతం విత్తనాలను రైతులకు అందింపవలసిన సమితి అధ్యక్షులు శ్రీ మైనేని రాజగోపాలరావు ప్రభుత్వానికి విజ్ఞప్

ఇటీవలం హైదరాబాద్‌లో జరిగిన "కృష్ణవేణి" శతదినోత్సవం సందర్భంలో బహూమతి ప్రదాత శ్రీ ఎన్. టి. రామారావు, లక్ష్మీ కంబైన్స్ అధినేత శ్రీ కె. జయదేవ్

చిత్రసమీక్ష

అమ్మ మనసు

సెంటిమెంట్ పీతర్స్ రూపొందించిన దంలో నిదహస్తుడని ప్రసిద్ధికెక్కిన శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందిన "అమ్మ మనసు" అందరినీ ఆకట్టుకుంటుంది; ఆనందింపజేయగలుగుతుంది.

జయంతి తన కన్నకొడుకును కళ్ళెదుటే పెంచుతూ "నేను నీ తల్లిని!" అని చెప్పలేని మూగ దాదపడుతూ వుంటుంది. చలం ఆ విడ్డను తన బిడ్డగా పెంచుతుంటే, సమాజం సహించలేకపోతుంది. సత్యనారాయణ మంచిగా మంచిరసం చూపాలని, ధర్మబద్ధుడై కష్టపడుతున్న భార్యను కష్టపెట్టకూడదని తాను ఒక రోజు చేసిన తప్పును పదేపదే వల్లెవేస్తూ వళ్ళుకాపడుతూ మిమిలిపోతాడు. ఇలాంటి రకరకాల మనస్తత్వాలను చక్కటి కథగా మలచి చూపిన కమనీయ చిత్రం "అమ్మ మనసు".

చలం, సత్యనారాయణ, జయంతి, శుభ, మాస్టర్ బాబ్జీ ఈ కథను నడుపుతూంటే దానికి అందాలు దిద్దింది భారతి

రేను ఏడిలో చలం అరు లక్షలు పొందినా, అందులో మూడు లక్షలు బిడ్డ పేరిట వుంచి, మిగిలిన మూడు లక్షలతో అంత పెద్దభవనాన్ని, అంత పెద్ద కారును కొని, అనాథ శరణాలయంలో ఆ అరవై రూపాయల జీతానికి పనిచేయడం వంటి తుషాలు సరదాగా జీర్ణంచేసుకుంటే హాయిగా వుంటుందీ చిత్ర.

నాటల సాహిత్యం దాగుంది. మహాదేవన్ సంగీతం దానికి ప్రాణం పోసింది. డి. వి. నరసరాజు రచయిత. రామచంద్రయ్య ఛాయ నిర్వహించారు. జి. వి. ఎస్. రాజు నిర్మించిన ఈ చిత్రాన్ని అనిల్ ప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్‌వారు నవయుగ ద్వారా రిలీజ్ చేశారు.

"దేవుడు చేసిన పెళ్ళి"లో లక్ష్మి

ఆడదాని అదృష్టం

విజయ్ ప్రొడక్షన్స్ అండ్ కో పతాకం కింద నిర్మాత శ్రీ బి. విఠలాచార్య "ఆడదాని అదృష్టం" అనే చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

నవంబరు పదిహేనవ తేదీకల్లా చిత్రాన్ని పూర్తిచేసి డిసెంబరు చివరలోగా విడుదల చేయాలని నిర్మాత సంకల్పం.

జ్యోతిలక్ష్మి చెర్లెలు జయమాలిని ఈ చిత్రంద్వారా రజతతారగా పరిచయం చేస్తున్నారు నిర్మాత బి. విఠలాచార్య.

తారాగణం: చలం, రామకృష్ణ, సుమ, మమత, నిర్మల, గిరిజ, గౌరీప్రియ, జానియ్య, భానుమతి, వీణాపాణి, ప్రభావతి, చిట్టిబాబు, మిక్కిలినేని, సాక్షిరంగారావు, కేశవరావు, కాశీనాథ్‌తాత, కె.కె. శర్మ మొదలగువారు.

సాంకేతికవర్గం: సంగీతం: హనుమంతరావు. ఛాయాగ్రహణం: సత్యనారాయణ. దర్శకత్వం: జి.వి.ఆర్. శేషగిరిరావు.

పంపిణీదారులు: ఆంధ్ర: విజయా కంబైన్స్, సీడెడ్: బలరాం పిక్చర్స్.

"తిరుగుబాటు వీరుడు"లో జయలలిత

చిత్రజ్యోతి

రాజ్యంలో రాబందులు

నిర్మాత శేతల త్రినాథరావు టి.వి.ఎస్. ఇంటర్నేషనల్ మూవీస్ పతాకం కింద కైమ్‌ఫిల్మ్స్ సెంటిమెంటల్ కళాగుమనగల "రాజ్యంలో రాబందులు"అనే చిత్రాన్ని వినూత్న పంథాలో నిర్మిస్తున్నారు. కె.ఎస్. ప్రసాద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం త్వరలో విడుదల కాగలదు. రామకృష్ణ, త్యాగరాజు, చంద్రమోహన్, కామేశ్వరి, రావి కొండలరావు, డాక్టర్ రమేష్, విజయలలిత, జి. వరలక్ష్మి, రాజేశ్వరి, హలం మున్నగు నటీనటులతోపాటు సూపర్ తారలు మోహన్‌బాబు, మురళీమోహన నటిస్తున్నారు. నిర్మాణ నిర్వహణ: నిహాద్, మోహన్‌బాబు. మాటలు: దాసం గోపాలకృష్ణ. పాటలు: సి. నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు. అందం, సంగీతం: సత్యం, కెమెరా: దేవరాజ్.

బావ మరదళ్ళు

రాక్షస ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై ఒక గ్రామీణ ఇతివృత్తాన్ని శ్రీ వి.సి. రాధాకృష్ణ పై పేరులో కలర్‌లో నిర్మిస్తున్నారు. ఇది కేవలం విశాఖ జిల్లాలోని పల్లెప్రాంతాలలో పల్లె వాతావరణంలో పూర్తి బడ్జెట్ చిత్రంగా నిర్మించబడుతుంది. ఈ బడ్జెట్ చిత్రంలో పరిశ్రమానుభవంగల శ్రీయుతులు రాజమోహన్, కాకరాల, కాశీనాథ్ వగైరాలతోపాటు ఆంధ్ర నాటక రంగస్థలంపై అపార అనుభవంగల అనేక మంది మేటి నటీనటులను పరిచయం చేస్తున్నారు.

ఈ కుటుంబ గాథా చిత్రానికి సంభాషణలను రచయిత శ్రీ లోలేటి రూపొందిస్తున్నారు. ప్రసిద్ధ దర్శకులు శ్రీ విఠలాచార్య వద్ద సహకార దర్శకునిగా పనిచేసి, లోగడ విజయవంతమైన "అక్క చెల్లెళ్ళు" చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ సార్వభౌమరావు దర్శకత్వంలో నిర్మించబడుతున్న ఈ చిత్రం జనవరిలో సంక్రాంతి సందర్భంగా విడుదల కాగలదు.

నాగవిద్రోహుల చర్యలపట్ల ప్రభుత్వం ఆందోళన

చర్చలద్వారా సమస్య పరిష్కారం కాదని లోకసభలో శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 20— అజ్ఞాత నాగవిద్రోహుల చర్యలపట్ల ప్రభుత్వం తీవ్రాందోళన చెందుతున్నదని ప్రధాని శ్రీమతి గాంధి నేడు లోకసభలో తెలియజేశారు. నాగాలాండ్‌లో బక్యవంతమైన ప్రభుత్వం సూచించినట్టుగా చర్చలవల్ల సమస్య పరిష్కారం కాదని అమె అన్నారు.

నాగ విద్రోహులతో ఈ విధమైన చర్చలు, వారికి మరింత స్వేచ్ఛ ఇవ్వడం వల్ల పరిస్థితి పరిష్కారంకాదని శ్రీమతి గాంధి ప్రకటించారు నాగ విద్రోహుల కార్యకలాపాలపై హోంమంత్రి జవాబులు ఇస్తున్నప్పుడు అమె జోక్యం చేసుకుంటూ పై విధంగా అన్నారు.

నాగాలలో చర్చలు జరపాలన్న నాగాల్యాండ్ ప్రభుత్వం చెబితివల్ల జాతీయ శక్తులు బలహీనం కావడమేగాక, నాగ విద్రోహుల బెదిరింపులవల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొనే కష్టాలు మరింత అధికంకాగలవని అమే స్పష్టం చేశారు.

నాగ విద్రోహుల సమస్యా పరిష్కారానికి సంబంధించి నాగాల్యాండ్ ముఖ్యమంత్రి చెప్పే వివరాలు ఏ నేరం మీద ప్రభుత్వం సిద్ధంగావుందా అని శ్రీ పిలూ మోడీ ప్రశ్నించారు.

అందుకు ప్రధాని సమాధానం చెబుతూ, "ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రత్యేకమైన అభిప్రాయం వున్నమాట వాస్తవమే. అయితే, ఆ ప్రభుత్వ వైఖరి నాగ విద్రోహుల ఉద్యమాలను బలహీనపరుస్తుందా, పటిష్టంచేస్తుందా అనే విషయం కేంద్ర ప్రభుత్వం అందవా వేయవలసి వుంది. ఇటువంటి చర్చలవల్ల, వారికి మరింత స్వేచ్ఛ ఇవ్వడంవల్ల సమస్య పరిష్కారం కాదని గత అనుభవం చెబుతున్నది" అని అన్నారు.

నాగాల్యాండ్ వంటి చిన్న ప్రత్యేక రాష్ట్రాలేర్పాటువలనే, నాగ విద్రోహుల చర్యలు పెచ్చరిల్లాయన్న శ్రీ రాపు బిరేంద్రసింగ్ అభిప్రాయాన్ని ప్రధాని తిరస్కరించారు నాగాల్యాండ్‌ను అస్సాంలో తిరిగి కలిపివేయాలన్న సూచనను కూడా అమె తోసిపుచ్చారు.

నాగాల్యాండ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాగ ప్రజలలో ఎక్కువమంది ఇండియాలో వుండాలని కోరుకుంటున్నారని, శాంతియుత వాతావరణాన్ని వాంఛిస్తున్నారని అమె ఉద్ఘాటించారు. అజ్ఞాత నాగాల సంఖ్య పరిమితమని అమె అన్నారు.

అజ్ఞాత నాగాలను అణచి వేయడానికి సాధ్యమైనంత కృషి చేస్తున్నామని, ఈ విషయంలో నాగా ప్రజలు కొందరు సహాయం చేస్తున్నారని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి గాంధి చెప్పారు.

అజ్ఞాత నాగాలకు విదేశశక్తులు సహాయపడుతున్నట్టు ప్రభుత్వానికి సమాచారం తెలుసునా అన్న ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ, కొందరు నాగ విద్రోహుల జట్టు చైనా వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నాయని, కొందరిని అడ్డగించామని చెప్పారు. చైనా వారికి సాయపడుతున్న విషయం నిజమేనన్నారు.

తొలుత శ్రీ రాంగోపాల్ రెడ్డి వేసిన ప్రధాన ప్రశ్నకు హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, 1974 అక్టోబరులో అజ్ఞాత నాగాలు, భద్రతా దళాల మధ్య తొమ్మిదిసార్లు ఎదురుబొదురుకాల్పులు జరిగాయన్నారు.

కర్ణాటక ప్రభుత్వం విద్యుచ్ఛక్తికోతను 35 శాతం నుంచి పది శాతానికి తగ్గించడానికి నిశ్చయించినట్టు బెంగుళూరు వార్త.

ఇండియా-జపాన్‌ల మధ్య వ్యవసాయంలో సహకారం

—జైపూర్‌లో శ్రీ కె. కె. బిర్లా సూచన

జైపూర్, నవంబరు 20— ఇండియా, జపాన్ దేశాల మధ్య వ్యవసాయం, ముఖ్యంగా ఎరువులు, వ్యవసాయ పరికరాల రంగంలో సహకారానికి అవకాశాలున్నాయని ఇండో-జపాన్ వాణిజ్య సహకార సంఘంలోని భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ కె. కె. బిర్లా నిన్న సూచించారు.

వ్యవసాయ సాంకేతిక నిపుణులను జపాన్ ప్రతినిధివర్గంలో చేర్చనందున ఈ విషయంలో స్థితమైన నిర్ణయాన్ని తీసుకోలేకపోయినట్టు ఏప్రిల్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు.

అంతకుముందు, సంఘం ఏడవ సంయుక్త సమావేశం రెండు రోజులపాటు ఇక్కడి జరిగిన తర్వాత, వ్యవసాయోత్పత్తులు, ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తి అభివృద్ధి చేయడానికి ఇండియా చేస్తున్న కృషిని జపాన్ ప్రతినిధివర్గం హర్షించినట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమావేశానికి వందకుపైగా ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ బిర్లా అధ్యక్షత వహించారు. జపాన్ ప్రతినిధివర్గం నాయకుడు ఇసానో ఉపాధ్యక్షులు.

భారత వాణిజ్య మండలుల సమాఖ్య నిర్ణయం

ఇండియా, జపాన్‌ల మధ్య నూతన రంగాలలో వాణిజ్యం, సంయుక్తసహకారం అందర అంశాలు అధ్యయనంచేసి, సలహా లిచ్చే నిమిత్తం న్యూఢిల్లీలోని, భారత వాణిజ్య మండలుల సమాఖ్యలోను, టోక్యోలోని జపాన్ వాణిజ్య మండలిలోను సమర్థవంతమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలని నిర్ణయించడం జరిగింది. ఉభయ దేశాల వాణిజ్య సహకార సంఘం ఏడవ సంయుక్త సమావేశంలో పై నిర్ణయం తీసుకున్నారు.

ఉభయ దేశాలలోని పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను రెండు ప్రభుత్వాల సహాయంతో సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని సమావేశం నిర్ణయించింది.

100 మంది దుర్మరణం

నైరోబీవద్ద విమాన ప్రమాదంలో

నైరోబి, నవంబరు 20— లుఫ్తాన్సా బోయింగ్-747 జంబో జెట్ విమానం నేడు నైరోబీ విమానాశ్రయం నుంచి జోహాన్స్‌బర్గ్‌కు బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయినట్టు ఎయిర్‌పోర్టు వర్గాలు తెలియజేశాయి.

నూటయాభైమందిపైగా ప్రయాణీకులు దుర్మరణం చెందినట్టు తొలివార్తలు తెల్పుతున్నాయి.

ఈ విమానం రన్‌వేను వదిలిపెట్టిన తర్వాత వెంటనే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినందున కూలిపోయినట్టు ఎయిర్‌పోర్టు వర్గాలు పేర్కొంటోయి.

మొత్తం 310 మంది ప్రయాణీకుల మరణించి వుంటారని అంచనా వేస్తున్నట్టు నైరోబీ రేడియో ప్రకటించిందని రాయిటర్ సంస్థ తెలియజేసింది.

దుర్ఘటికి లోనైన ఈ విమానం ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి మధ్యలో ఎక్కడా ఆగకుండా నైరోబీ వరకు ప్రయాణం చేసింది. అది నైరోబీ నుంచి జోహాన్స్‌బర్గ్‌కు బయలు దేరగానే ప్రమాదానికి లోనైంది.

ఫ్రాంక్‌ఫర్ట్‌లో లుఫ్తాన్సా అధికారులు తమ జెట్ విమానం కూలిపోయినట్టు ధ్రువీకరించారు. అయితే ప్రమాదం జరిగినప్పుడు విమానంలో 197 మంది ప్రయాణీకులు మాత్రమే వున్నట్టు తాము విశ్వసిస్తున్నామని వారు చెప్పారు.

నవంబర్ 23 విడుదల! ఓదయం ఆటతో...

*శ్రీనివాసుడనే పేరు ఎలా వచ్చింది!
*నారాయణుడెవరు?
*నారాయణుని భక్తిని పరీక్షించిన గాథ!
*శ్రీ వెంకటేశ్వరునికి గొడ్డుముక్కెంద తెలుపుమచ్చ ఎలా వచ్చింది? చూడండి!

*అత్యధిక ధనవ్యయంతో భారతీయ అభిమాన తారలతో నిర్మించిన పౌరాణిక చిత్రం!

అంగరంగ వైభవం నిండిన A.S. ఫిలింస్

శ్రీ వేంకటేశ్వర కళ్యాణము

దర్శకత్వం: బి. సూర్యనారాయణ
ఈస్ట్‌మన్ కలర్ ఎన్. బి. రెడ్డి, యు. బి. వీరరాజు

(ఆంధ్ర: సెంట్రల్ గుంటూరు, నెల్లూరు, పశ్చిమగోదావరి: విజయసారథి ఫిలిమ్స్ లిమిటెడ్, వైజాగ్, శ్రీకాకుళం: పద్మాపిక్చర్స్ (వైజాగ్), నెల్లూరు: శ్రీబాలాజీ లిమిటెడ్, మచిలీపట్నం, గోదావరి: సాయిరామ్ రిలీజ్ (రామచంద్రపురం)

టెండరు నోటీసు

శ్రీ శ్రీ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కార్యాలయము, విజయవాడ-1.

దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ధిష్టఫారములో రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి శ్రీశ్రీశ్రీ దుర్గామల్లేశ్వరస్వామివారి దేవస్థానపు ఆఫీసువద్ద తే. 30-11-74 నాడు సాయంకాలం 3-00 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంకాలం 4-00 గంటలకు హాజరయిన టెండరుదారుల లేదా వారి ఏజెంట్ల సమక్షమున ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేదా వారి ప్రతినిధిచేగాని తెరువబడును. తక్కువ రేట్లలోవున్న టెండరు హైదరాబాదు ఎండోమెంట్సు కమిషనరు వారి ఆమోదమునకు లోబడి వుండును. టెండరు డాక్యుమెంట్లు తే. 20-11-74 నుండి 29-11-74 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో అనగా ఉ॥ 9-00 గంటలనుండి 12-00 గంటల వరకునూ సాయంత్రము 3-00 గంటల నుండి 5 గంటలవరకును పొందవచ్చును. ఇందుకుగాను సదరు పనికి తెలిపిన టెండరు షెడ్యూలు ఒక్కంటి ఖరీదు రు. 12/-లు దేవస్థానము ఆఫీసులో ముందుగా చెల్లించవలెను. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండర్లు తీసుకొనుటకు మరియు సదరు టెండర్లు తిరస్కరించుటకు నిర్ణయించి చేరీ ఏ కారణము చేతనైనా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి అనుకూలము కాదని లోచినయెడల టెండర్లు తీసుకొనుటకు లేదా తెరువుటకు నిర్ణయించిన తేదీని పొడిగించుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి పూర్తి అధికారము కలదు.

ఎట్టి కారణము తెలుపకుండగనే ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి పూర్తి హక్కుగలదు.

ధరావత్తు సొమ్ము ఆయా పనికి తెలిపిన ప్రకారం సదరు దేవస్థానం ఆఫీసులో చెల్లించి రసీదును టెండరు దరఖాస్తునకు జతపరిచి పంపవలెను.

ధరావత్తుసొమ్ము నగదు రూపంలో చెల్లించవలెను. ఆమోదింపబడని టెండరుదార్ల ధరావత్తు సొమ్ము శ్రీ హైదరాబాదు కమిషనరువారి ఆమోదపు ఉత్తర్వులు వచ్చిన వెంటనే వాపసు చేయబడును.

పనుల నెం.	పని పేరు	పని సుమారు ఖరీదు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	ధరావత్తు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము
		రు.	రు.	రు.	
1.	శ్రీ అమ్మవారి దేవస్థానంలో మాట్ రోడ్డు పార్కు వద్ద నున్న ఆఫీసు బిల్డింగ్‌పైన గెస్ట్‌హౌస్ నిర్మించుట	76.280/-	12/-	3.815/-	తొమ్మిది మాసములు
2	శ్రీ అమ్మవారి దేవస్థానం వద్దనున్న శ్రీ దుర్గా నాగ భూషణం, ధర్మసత్రంవద్ద కళ్యాణమండపం కట్టుటకు	55.377/-	10/-	2.769/-	ఆరు మాసములు

విజయవాడ.
17-11-74.

(సం) పి. వి. రమణకుమారి,
కార్యనిర్వాహణాధికారి.

ఎంతో బలిష్ఠమైనది, అతివేగమైనది- హెర్క్యులిస్ సైకిల్.



సందేహంలేదు. అధికమైన బరువులని సునాయాసంగా మోయగలగాలనే ఉద్దేశంతోనే మేము హెర్క్యులిస్ సైకిలును ఎంతో బలిష్ఠంగా నిర్మిందాము. చూశారా? దాని ఫ్రేము మిక్కిలి దృఢమైన ఉక్కు గొట్టాలతో చేయబడింది. స్ప్రీలీ మరియు సైకిలు చెయిను తేలికగా త్రొక్కడానికి అనువుగా మెంబర్డ్ స్టీలుతో చేయబడ్డాయి. చేతులకు మంచి పట్టుకోసమూ, సులభంగా బ్రేకు వెయ్యడానికి వీలుగానూ హాండిల్ బార్ అందంగా తీర్చిదిద్దబడింది.
హెర్క్యులిస్‌లో ప్రతి ఒక్క భాగమూ విజ్ఞాన శాస్త్రరీత్యా డిజైను చేయబడింది. అందువల్ల సునాయాసంగా త్రొక్కొచ్చు.

బి. ఎ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు 600053

హెర్క్యులిస్

(ప్రపంచంలోకెల్లా అతి బలిష్ఠమైన సైకిల్.)



మీరు ఇంతవరకు ఎంతో ఓర్పుతో అగినందుకు కృతజ్ఞతలు— ఎయిర్-ఇండియా

మీరు ఆప్యాయము కలిగించినందుకు మేము ఎంతో విచారిస్తున్నాము మరియు మీరు చూపిన ఓర్పుపట్ల కృతజ్ఞతలను తెలుపుకొంటున్నాము.

కాని ఇప్పుడు మీకూ మాకూ కూడ వేచి ఉండడమునకు అవసరము లేదు.

త్వరలో, అవును ఎంతో త్వరలో మా సర్వీసులు మళ్ళీ మామూలుగా అవుతాయి. మా విమాన సర్వీసులు నాల్గు వరకు అప్పుడే మొదలయ్యాయి. సంగతాలి 1వ. డిశెంబరు నుండి మిమ్మల్ని ప్రపంచమంతటా తీసుకువెళ్లటకు తయారవుతాయి.

ఎగిరి వెడదాము రండి!

ఎయిర్-ఇండియా

శభాష్! బబ్లూ!

అందరి మన్ననలు అందుకుంటున్న ఒక మూగబాలుని కరుణామయగాథ!

కె.విశ్వనాథ్ దర్శకత్వంలో

అమ్మ మనసు

భాగ్యశ్రీ జీనియస్ రాజు

సోర్స్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ఎంటర్ ప్రైజెస్, నవయుగ వారి విజయలక్ష్మీ మోషన్ పిక్చర్స్

జవహర్ బాలభవన్‌లో ఆడిటోరియం ప్రారంభోత్సవం

రాష్ట్రపతి సతీమణి శ్రీమతి బేగం అబీదా అహ్మద్‌చే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 20 — జవహర్ బాలభవన్‌కు అనుబంధంగా నిర్మించిన ఆడిటోరియంను భారత ప్రథమ మహిళ శ్రీమతి బేగం అబీదా అహ్మద్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పట్ల గౌరవ సూచకంగా ఈ ఆడిటోరియంకు ఇందిరా ప్రియదర్శిని' అని నామకరణం చేశారు.

భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థకు కట్టుబడి వున్న దున ప్రతి పౌరుడు క్రమ శిక్షణతో వ్యవహరించవలసిన అవసరం వున్నదని, బాలబాలికలలో క్రమ శిక్షణ పెంపొందింపచేసే విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీమతి అహ్మద్ ఉద్బోధించారు.

ఇతర దేశాలతో పోల్చుకున్నపుడు భారత దేశం క్రీడారంగంలో వెనుకబడి వున్నదని, బాల బాలికలకు చిన్నప్పటినుంచి క్రీడారంగంలో మంచి శిక్షణ ఇవ్వాలని ఆమె సూచించారు.

సభకు శిశుసంక్షేమం శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు.

శ్రీమతి అహ్మద్ బాలభవన్‌కు రాగానే గిరిజన బాలుర బ్యాండ్ మేళంతో స్వాగతం చెప్పారు.

ఆ తరువాత బాలభవన్‌లోవున్న వివిధ శాఖలను శ్రీమతి అహ్మద్ బాల ఆసక్తితో తిలకించారు.

ఆడిటోరియం ప్రారంభోత్సవం తరువాత బాలభవన్ బాలబాలికలు "అంతరిక్ష యానం" నృత్య నాటికను ఆకర్షణీయంగా ప్రదర్శించారు.

సభకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎన్.భగవాన్‌దాస్ సాంఘిక సంక్షేమం శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. హాలీం, గిరిజన సంక్షేమం శాఖ డైరెక్టర్ శ్రీ కమలా మనోహరరావు ప్రభృతులు హాజరయ్యారు.

బాలభవన్‌లోనే ఒక వైపు 'చైల్డ్ ఆర్ట్స్ క్లబ్' వారు ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను శ్రీమతి అహ్మద్ ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు చెందిన బాలబాలికలకు చైల్డ్ ఆర్ట్స్ క్లబ్ వారు మూడు మాసాలపాటు చిత్రకళలో ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చిన తరువాత ఆ బాలబాలికలు వేసిన పెయింటింగ్‌లను ప్రదర్శనలో వుంచారు.

క్లబ్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎల్. ఎన్. బాల్జీ శ్రీమతి అహ్మద్‌ను ఆహ్వానించారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నవంబర్ 22 వ తేదీన బెంగుళూరు సందర్శిస్తారు.

విపణి వీథి

బంగారం, వెండి

బొంబాయి, నవంబరు 20 —	
బంగారం స్టాండర్డ్	538.00
వెండి (.999)	1110.00
" (.916)	1080.00
మద్రాసు, నవంబరు 20 —	
బంగారం సావరిన్	410.00
వెండి కిలో	1166.00
" పదిగ్రాములు	11.75

రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ: శేష్‌మహల్ A/c

వైజాగ్ : గౌతమ్ A/c

గుంటూరు : శ్రీవిజయలక్ష్మి

* మొదటి 3 రోజులు రోజూ 4 ఆటలు!

మనోజ్‌కుమార్ సమర్పించు...

రోటీ కపడా ఔర్ మకాన్

కలర్

రచన, కథనం, దర్శకత్వం మనోజ్‌కుమార్

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

విడుదల జయలక్ష్మి

ఆంధ్ర: శ్రీవిజయలక్ష్మి

ఆంధ్ర—హైదరాబాదు రంజీ ట్రోఫీ క్రికెట్ మాచ్ విజయవాడలో జరగబోవు సందర్భములో నేటి రాత్రి రెండవ ఆట విజయవాడ — వెంకటేశ్వర (ఎ.సి.)లో "రోటీ కపడా ఔర్ మకాన్" ప్రత్యేక ప్రదర్శన మామూలు రేట్లకే ప్రదర్శింపబడుతుంది. వివరాలు థియేటర్ వద్ద తెలుసుకొనండి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao

రేపే 5 వ వారం

ఆంధ్ర ప్రజలందరినీ ఉర్రూతలూగించి కనక వర్షం కురిపిస్తున్న..... ఈపటి మేటిచిత్రం!

మీ వెంకటేశ్వరప్పగారు సప్తగిరి ప్రొడక్షన్స్

నవంబర్ 28 విడుదల!



దక్షిణ మధ్య రైల్వే — టెండరు నోటీసు

NO D /W/BZA/19/74

ఈ క్రింద తెలియచేసిన ఎమౌంటులకు తేదీ 1వ 12 1974 సా. 15.00 గంటల వరకు నిర్ణీత పారములలో ఎంచేసిన టెండర్ల కోరబడినది

టెండరు నెంబరు	ఎవి పేరు	సుమారు ఎరియా	సుమారు విలువ	ధరావతు
380	విజయవాడ సబ్ డివిజనులో విజయవాడ — కృష్ణా కెనాల్ నేవస్లమధ్య (ఎయాంగ్యులేటెడ్ గర్డర్ బ్రిడ్జి నెం 4 (తూర్పు & పశ్చిమ) కంబైన్డ్ బ్రిడ్జి ఉక్కు భాగమును పెయింటింగ్ చేయుట	చ మీ 3.566	రు. 17.840	రు. 446
381.	విజయవాడ సబ్ డివిజన్‌లో విజయవాడ — కృష్ణా కెనాల్ నేవస్ల మధ్య (ఎయాంగ్యులేటెడ్ గర్డర్ బ్రిడ్జి నెం. 3 (పశ్చిమం) లో ఉక్కు భాగమును పెయింటింగ్ చేయుట	19.920	1.06 000	2 650
382.	—డిటో— బ్రిడ్జి నెం 3 (తూర్పు) —డిటో— —డిటో—	32 106	1.70.000	4.250
383.	విజయవాడ సబ్ డివిజన్‌లో విజయవాడ మరియు కృష్ణా కెనాల్ స్టేషన్ల మధ్య బ్రిడ్జిలో ఉక్కు భాగమును పెయింటింగ్ చేయుట	2,003	10.000	250
384.	భీమవరం సబ్ డివిజన్‌లో బ్రిడ్జిలలో ఉక్కు భాగము పెయింటింగ్ చేయుట	3 130	22.800	570

ఒక్కొక్క టెండరు ఫారమునకు రు. 10.00 (ఎది రూపాయలు) వంతున చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్ బ్రాంచ్), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి ఆఫీసు నుంచి టెండరు ఫారములను పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదును లీవ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాదు వారికి లేదా డివిజనల్ క్యాషియర్/పే విజయవాడ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరుకైనా చెల్లించి వారిచుండి పొందిన రసీదును టెండరు ఫారముల కొరకు వ్రాత పూర్వకమయిన అభ్యర్థనను జతపరిచి వై. సి. డివిజనల్ ఆఫీసులో దాఖలుచేయవలెను. అభ్యర్థనలలో వార్తా చిరునామా తెలియచేస్తూ వుండాలి. టెండరు ఫారముల ఖరీదు తిరిగి ఇవ్వబడదు

(1) టెండరు ఫారములు అందచేయుటకు ఆఖరు తేదీ (పోస్టుద్వారా) 3-12-1974
మధ్యాహ్నం 10-12-1974
(2) ఎక్స్టెన్షన్ డిపాజిట్ చెల్లించుటకు ఆఖరు తేదీ 11-12-1974
(3) టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ 12-12-1974 సా॥ 15.00 గంటలకు
(4) టెండర్లు ఎదువలు తేదీ 12-12-1974 సా॥ 15.30 గంటలకు

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్).
విజయవాడ.

PUB 253/74-75

KENIOSHA
WISCONSCIN STATE
U.S.A



ప్రియమైన ప్రేక్షకులకు నమస్కారం.

ప్రస్తుతం నేను 'తెలుగునాడు'కు కొన్నివేలమైళ్ళదూరంలో వున్నా, 'తెలుగువాడి'కీ నాకూ మధ్య రవ్వంత దూరమైనాలేదు అనేభావం నా చేత యీ వుత్తరం రాయిస్తూంది.

ఈ రోజుల్లో ప్రతి వ్యక్తికీ బరువులూ, బాధలూ అనేకం వుంటాయ్. రోజుకోక్షణమైనా అతణ్ణి ఆనందింప చేయాల్సిన బాధ్యత ప్రతి కళాకారుడి మీదవుంది. ఆ కృషిలో నాకూ భాగంవుందని మీరంతా అంగీకరించారు. ఎప్పటికీ యిప్పటిలాగే ఆదరిస్తారనే నమ్మకం నాకుంది.)

ఈ మధ్య విడుదలైన ఫణిమాధవీ వారి వినోదాత్మక చిత్రం 'దొరబాబు'ను మీరెంతగా ఆదరిస్తున్నారో పత్రికా ముఖంగా తెలుసుకుంటూనే వున్నాను. ఈ సందర్భంలో అక్కడ లేనందుకు కొంత బాధగానే వుంది.

సహజంగా నా అభిమానులు, ఆంధ్రప్రేక్షకులు నేను నటించే పాత్రలకో ప్రత్యేక ఛంధా వుంటుందని అనుకోటం పరిపాటి—

నా నమ్మకాన్ని నిలుపుకోటంకోసం వైవిధ్యంవున్న 'దొరబాబు'పాత్రను పోషించాను. ఈమార్పును మీరంతా ఎలా స్వీకరించారో, కళ్లారా చూడ్డానికి త్వరలో మీముందుకొస్తున్నాను. ఈ చిత్రం విజయంపట్ల నా ఆకాంక్షను అణచుకోలేక యీలేఖ రాశాను. నా రాకకోసం ఎదురు చూసే నా వాళ్లందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

ఇట్లు
మీ అక్కినేని